

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
1
8 పేజీలు | శనివారం | నవంబర్ 04,2023 | www.navatelangana.com

ఉద్యమ నాయకులు మంత్రులు

- వనపర్తి ,మహబూబ్‌నగర్‌లో ఆసక్తిరమైన రాజకీయాలు
- అభ్యుదయం తెలంగాణ వాదం నీరంజన్‌రెడ్డి అయితే తెలంగాణ వాదమే శ్రీనివాస్‌గౌడ్
- మంత్రుల వైపు ఉమ్మడి జిల్లా ప్రజల చూపు







ఒకరిది అభ్యుదయం, తెలంగాణ వాదమైయితే... మరొకరిది గజిటెడ్ ఉద్యోగుల సంఘం నాయకులుగా తెలంగాణ రాష్ట్రం కోసం చివరి వరకు పోరాటాలు చేసిన వ్యక్తి మంత్రి శ్రీనివాస్‌గౌడ్. ఇద్దరిదీ ఉద్యమ నేపత్యమే. నీరంజన్‌రెడ్డి వృత్తి రిత్యా న్యాయవాది. ఆయన విద్యార్థి దశలో అబ్యుదయ సంఘం పీడీఎస్‌యూలో పనిచేవారు. చిన్ననాటి నుంచి రాజకీయాలలోకి వచ్చిన తర్వాత ఆయన పేదలకు సహాయ సహాకారాలు అందించేవాడు. ఇక మహబూబ్‌నగర్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీనివాస్‌గౌడ్ ఉద్యోగరీత్యా ఆయన అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేశారు. ఆతర్వాత తెలంగాణ ఉద్యమంలో ముందు వరుసలో ఉండి రాష్ట్రం సాధించిన తర్వాత ఆయన ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయ్యారు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

వివరాలు 2 పేజీలో...

పాత పెన్షన్ విధానం పునరుద్దరించాలి : యూటీఎఫ్



నవ తెలంగాణ మహబూబ్ నగర్

నూతన పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని, నూతన విద్యా విధానాన్ని రద్దు డిమాండ్లతో చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన యూటీఎఫ్ టీచర్స్ అన్నారు. శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన ధర్నాలలో ప్రభుత్వ విద్యారాంగాన్ని కార్పొరేటీకరణ, కేంద్రకరణ, మతీకరణ నుండి కాపాడు కుందామని ఢిల్లీలో రాంలీలా మైదానం లో స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, కాన్ఫ డరేషన్ ఆఫ్ సెంట్రల్ గవెర్నమెంట్ ఎంపా ్లయిస్ అండ్ వర్కర్స్, ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ ఫెడరేషన్ల ఆధ్వర్యంలో విజయవంతం అయ్యిం దని టిఎస్.యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్. వెంకటేష్, కె. రవికుమార్ లు తెలిపారు. ఈ సందర్బంగా ఢిల్లీ లో దేశం నలుమూలల నుండి వేలాది గా ఉద్యోగులు, ఉపాధ్యాయులతో పాటు పాల్గొన్న ర్యాలీలో రాష్ట్ర నాయకత్వంతో పాటు మహబూబ్ నగర్ జిల్లా నుండి ఉపాధ్యాయులు పాల్గొన్నారని తెలి పారు. ఈ సందర్బంగా పాల్గొన్న వక్తలు దేశ వ్యాప్తంగా ఉద్యోగుల పాలిట శాపంగా మారిన నూతన పెన్షన్ విధానాన్ని మరియు ఉమ్మడి జాబితాలో ఉండాల్సిన విద్యను నూతన జాతీయ విద్యావిధానం పేరిట కేంద్రం చేతిలో కేంద్రీకరణ, కార్పొరేటీకరణ చేశారని ఆరోపి ంచారు. మతీకరణ కావడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ "ఓట్ ఫర్ ఓపిఎస్" అని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పి. ఉమాదేవి, వెంకటప్ప, గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గద్వాల, అలంపూర్ ఎన్నికల వ్యయ పరిశీలకులుగా సమీర్ కుమార్ ఝా



జోగులాంబ గద్వాల : (ఐఆర్ఎస్) శుక్రవారం నియమితులయ్యారు. ధరూర్ మండలం రేవులపల్లి జెన్కో అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, జిల్లా ఎస్పీ రీతిరాజ్ ఆయనకు పుష్పగుచ్చం అందజేసి ఆహ్వానం పలికారు. ఈ సందర్బంగా వ్యాయ పరిశీలకులు మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలోని గద్వాల, అలంపూర్ నియోజక వర్గాలలో సమన్వయంతో ఎన్నికలు సజావుగా నిర్వహించాలన్నారు. ఎన్నికల వ్యాయానికి సంబంధించిన ఏవైనా సందేహాలు ఉంటే ఫోన్ నెంబర్ 9391398713 కు సంప్రదించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. చీర్ల శ్రీనివాస్ రెవెన్యూ, నోడల్ అధికారి గోవిందయ్య తదితరులు ఉన్నారు.

అభ్యర్థుల ఎన్నికల వ్యయ ఖర్చులు ఖచ్చితంగా

నమోదు చేయాలి

- జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్



కందనూలు : నాగర్‌కర్నూలు జిల్లాలో శాసనసభ నియోజకవర్గాల్లో ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థుల ఖర్చుల వివరాలను నామినేషన్ వేసిన నుండి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల వ్యయ పరిశీలన బృందాలు ఖచ్చితంగా నమోదు చేయాలని భారత ఎన్నికల కమిషన్ నియమించిన జిల్లా వ్యయ పరిశీలకులు భేరా రామ చౌదరి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ లతో కలిసి కేంద్ర ఎన్నికల వ్యయ పర్యవేక్షకులు భేరా రామ్ చౌదరి, శుక్రవారం ఐడిఓసి మినీ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల పర్య వేక్షణ నోడల్ అధికారులు, నియోజకవర్గాల సహాయ వ్యయ పర్యవేక్షకులు, అకౌంటింగ్ టీంల సభ్యులతో సమావేశం నిర్వహించి వారి విధులపై సమీక్షించారు. సమావేశం లో జిల్లా వ్యయ పర్యవేక్షణ కమిటీ నోడల్ అధికారి శ్రీనివాస్ బాబు, ఎన్నికల జిల్లా పర్యవేక్షణ కమిటీ నోడల్ అధికారులు నర్సింగ్ రావు, రమాదేవి, ఏపీఆర్ఓ తిరుపతయ్య నాగర్ కర్నూల్ కొల్లాపూర్ అచ్చంపేట నియోజకవర్గల సహాయ వ్యయ పర్యవేక్షకులు, అకౌంట్ అధికారులు,జిల్లా ఎస్పీ, అదనపు ఎస్పీలు సెంట్రల్ అబ్జర్వర్ను తదితరులు పాల్గొన్నారు.

తొలి రోజు 2 నామినేషన్లు

- కల్వకుర్తి,అలంపూర్ నామి నేషన్ ఒకటి
- అచ్చంపేట, గద్వాలలో నామినేషన్లు నిల్


అలంపూర్‌లో..

నవ తెలంగాణ -కల్వకుర్తి

కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో తొలి నామినేషన్ దాఖలు అయింది. మండల పరిధిలోని పంజుగుల గ్రామానికి చెందిన బాదేపల్లి రాజు గౌడ్ అనే వ్యక్తి శుక్రవారం స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. తెలుగుదేశం పార్టీలో ఉన్న అతను తెలంగాణలో పార్టీ పోటీ చేయడం లేదని తెలిసి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేయడానికి నిర్ణయించుకున్నారు. గత ఎన్నికలలో సైతం రాజు గౌడ్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. మరోసారి ఎన్నికల బరిలో నిలిచేందుకు ఆయన సిద్ధమయ్యారు.

అచ్చంపేట్ రూరల్ : రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం నామినేషన్ల ప్రక్రియ మొదలైన సంగతి తెలిసిందే. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో మొదటి రోజు ఒక్క నామినేషన్ కూడా నమోదు కాలేదని ఎన్నికల రిజర్వేషన్ అధికారి గోపి రామ్ శుక్రవారం తెలిపారు. అభ్యర్థులందరూ నియమావళి నిబంధనలు పాటించాలని సూచన చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శైలేంద్ర కుమార్, నాయబ్ తహసిల్దార్ నేనావాత్ రాములు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జోగులాంబ గద్వాల : సాధారణ ఎన్నికల నామినేషన్లలో భాగంగా శుక్రవారం గద్వాల అసెంబ్లీ నియోజకవర్గ స్థానానికి ఎలాంటి నామినేషన్లు రాలేదని ఎన్నికల రిటర్నింగ్ అధికారి అపూర్వ చౌహాన్ తెలిపారు. ఉదయం 11 గంటల నుండి మూడు గంటల వరకు గద్వాల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల ను స్వీకరించడం ఉంటుందని తెలిపారు.

అలంపూర్ : అలంపూర్ నియోజకవర్గం నుండి తొలి అభ్యర్థిగా శుక్రవారం కే.ప్రేమలత కురువపల్లయ్య నామినేషన్ వేశారు. నామినేషన్ పత్రాలను అలంపూర్ రిటర్నింగ్ కార్యాలయంలో ఎన్నికల ఆర్ఓ చంద్రకళ కు అందజేశారు. బీఆర్ఎస్ బీఫారంను 10వ తేదీ లోపు అందజేస్తామన్నారని ఆర్ఓ తెలిపారు. ఎస్సీ కేటగిరీలో నామినేషన్ వేశారని, 5వేల రూపాయలను ఆర్ఓ దగ్గర జమచేయడం జరిగిందని, వారికి రశీదు ఇచ్చినట్లు ఆర్ఓ చంద్రకళ తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
మహబూబ్‌నగర్
శనివారం | నవంబర్ 4,2023 | www.navatelangana.com

దళిత గోవిందు కుటుంబాన్ని ఆదుకోండి

నవ తెలంగాణ – మహబూబ్ నగర్



గండీడ్ మండలం మన్సూర్ పల్లి గ్రామంలో దళిత గోవిందు హత్య చేసిన కుటుంబాన్ని ఆదుకోవాలని కేవీపీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆర్డిఓ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ హత్య జరిగి నేటికి 11 రోజులుగా అవుతున్న రెవెన్యూ వరంగా ఇంతవరకు ఏ ఒక్క అధికారి ఆ గ్రామాన్ని సందర్శించ లేదన్నారు. ఎస్సీ,ఎస్టీ చట్టాలు అమలు చేయకుండా దళితులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని వారు ఆరోపించారు. వాస్తవానికి హత్య జరిగిన ప్రాంతాన్ని కలెక్టర్ ఎస్పీ 24 గంటల్లో సందర్శించవలసి ఉన్న., ఇంతవరకు తాసిల్దారు కానీ డీటీగానే ఆ గ్రామాన్ని సందర్శించ లేదన్నారు. ఇది చాలా అన్యాయం మని ఇప్పటికైనా చట్ట ప్రకారంగా ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఆర్థిక సహాయము. రెండు ఎకరాల భూమి మూడు నెలల సరిపడా రేషన్ సరుకులు ఇవ్వాలని వారు కోరారు. ఆర్డీవో స్పందిస్తూ దిన వారాలకు బియ్యం నూనె పప్పు సరుకులు ఇప్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కురుమయ్య, డీఎస్పీ జిల్లా ఇన్చార్జి శ్రీనివాస్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

నా చివరి శ్వాస వరకు ప్రజల వెంటే ఉంటా : మంత్రి

హన్వాడ : ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని నా చివరి శ్వాస వరకు ప్రజల మధ్యలో ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తానని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడా శాఖ మంత్రి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు శుక్రవారం మండల పరిధిలోని హత్యాకుంట తండా అయోధ్య నగర్ షేక్పల్లి ఎల్లం బావి తండా గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రికి ఎద్దుల బండితో ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాకముందు గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేక ఎన్నో ఇబ్బందులు పడ్డారని అన్నారు. పదేళ్ల కాలంలో గ్రామాలతో పాటు తండాలు మెరుస్తున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కర్నాకర్ గౌడ్ ఎంపీపీ బాలరాజ్ జెడ్పిటిసి విజయనిర్మల రమణారెడ్డి వైస్ ఎంపీపీ లక్ష్మీ మోహన్ ఎంపీటీసీ వడ్ల శేఖర్ సింగిల్ విండో చైర్మన్ వెంకటయ్య వైస్ చైర్మన్ కృష్ణయ్య గౌడ్ టిఆర్ఎస్ నాయకులు సత్యం హరిచంద్ర నాయక్ గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

పౌరుషానికి లంబాడ బిడ్డ ప్రతీక

మహబూబ్ నగర్ : ఈ మన సమాజంలో పౌరుషానికి ప్రత్యేకగా లంబాడా బిడ్డలు ఉంటారని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మహబూబ్ నగర్ మండలం, గోల్ బావి తాండా లో మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ



యెన్నం శ్రీనివాసరెడ్డి గారి సమక్షంలో గ్రామ వార్డు సభ్యులు వి.రవి, యం రవి, చందర్, బాల్ రాజ్, మల్లేష్‌తో పాటు యువత, మహిళలు కాంగ్రెస్ పార్టీ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ యెన్నం శ్రీనివాస రెడ్డి గారులి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం లో లంబాడ బిడ్డ లు చూపిన తెగింపు వర్ణించలేనిది అని వారి త్యాగం గొప్పదని ఆయన అన్నారు. మన తాండా బిడ్డలు ఉన్నత చదువులు చదివిన ఏ బిడ్డా ఉన్నత ఉద్యోగాలు కాదు, చిన్న చిన్న ఉద్యోగాలు కూడా పొందలేదు అని ఆయన అన్నారు. లంబాడ జాతికి నాడు శ్రీమతి ఇందిరమ్మ రిజర్వేషన్ ఇస్తే, శ్రీమతి సోనియా గాంధీ గారు తెలంగాణ యువత బాగుకోసం తెలంగాణ ఇచ్చినా ఏ బిడ్డా బ్రతుకు బాగుపడలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ,అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్, జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ లింగం నాయక్, టౌన్ ఎస్టీ సెల్ చైర్మన్ రవి నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమార్ గౌడ్, నాయకులు రవి, లక్ష్మణ్ , మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం: జడ్పీటీసీ

గండీడ్ : బీఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యమని జడ్పీటీసీ సభ్యుడు మాచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పరిగి అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థిమహేష్ రెడ్డికి మద్దతుగా మండల పరిధిలోని బల్సురు గొండ



,రెడ్డిపల్లి,అంచన్పల్లి, కొండ్రెడ్డిపల్లి, జక్కపల్లి,పెద్దవార్వాల్,సాలార్ నగర్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండవసారి అధిక మెజారిటీతో పరిగిబీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల మహేశ్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి చేస్తుందని గుర్తు చేశారు. అవి యధావిధిగా కొనసాగడంతో పాటు పేదప్రజలకు అవసరమైన మరిన్ని సంక్షేమ పథకాలను మేనిఫెస్టో పేర్కొన్న సంక్షేమ పథకాలు అమలు కావాలంటే మరొక సారి కారు గుర్తుకు ఓటేసి,కొప్పుల మహేశ్ రెడ్డిని అసెంబ్లీకి ముఖ్యమంత్రి కేసీఆర్ కు కానుకగా పంపాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యా నాయక్,మాజీ ఎంపీపీ సంజీవరెడ్డి,మండల నాయకులు,గోపాల్,రాంరెడ్డి,బాలవర్ధన్ రెడ్డి, రామచంద్ర రెడ్డి,చెన్నారెడ్డి, వివిధ గ్రామ అధ్యక్షులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ నాయకులు 'మంత్రులు'

(మొదటి పేజీ తరువాయి)

మహబూబ్‌నగర్‌లో నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన శ్రీనివాస్‌గౌడ్ మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్‌గా హైదరాబాద్‌లో పనిచేశారు. గజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయ కులుగా ఉంటూ.. తెలంగాణ జెఏసీలో కీలక పాత్ర పోషించారు. బీసీ సామాజిక వర్గం ఆయనకు అను కూలంగా పనిచేసింది. ఆతర్వాత 2014లో రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆయన ఎమ్మెల్యేగా మహ బూబ్ నగర్ నుంచి గెలుపొందారు. 2018లోనూ గెలిచి మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. జిల్లా కేంద్రం'లో చేసిన అభివృద్ధి పట్ల పట్టణ ప్రజలు సైతం ప్రశంసలను వెదజల్లుతున్నారు. పట్టణ సుందరీకరణ, ట్యాంక్‌బండ్ పునరుద్దరణ, శిల్పకలల ఏర్పాటు శిల్పారామం వంటి అనేక పనులు చేసి ప్రజల మన్న నలు పొందారు. ఇక మంత్రి నిరంజన్‌రెడ్డి విద్యార్థి దశలోనే రాజకీయ నేర్పుకున్నారు. ఇతను వామపక్ష విద్యార్థి సంఘం అయిన పీడీఎస్‌యూలో విద్యార్థుల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేశారు. 2014 ఎన్నికల్లో పోటీ ఓడిపోయిన నిరంజన్‌రెడ్డి ఆర్వాత ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా ఎంపికైయ్యారు. ఎమ్మెల్యేకు దీటుగా ఉండి కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా కాల్వలు ఖిలాఘనపూర్, గోపాల్‌పేట కుంటు సాగునీటిని తీసుకెళ్లారు. ఇంకా మెడికల్ కళాశాల, వెటర్నరీ కళాశాల, పిపరీస్ యూనివర్సిటీ ఏర్పాటుకు ఆయన కృషి చేశారు.దీంతో ఇటు మహబూబ్‌నగర్, అటు వనపర్తిలో బీఆర్ఎస్ సానుకూల పవనాలు వీస్తున్నాయి.

కాంగ్రెసు ఎదురీత

ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్‌కు సానుకూల వాతావరణం ఉన్నా.. మహబూబ్‌నగర్, వనపర్తి నియోజకవర్గాల్లో ప్రతి కూల పరిస్థితులున్నాయి. వనపర్తిలో ఎంపీపీ మేఘారెడ్డికి గాకుండా మాజీ మంత్రి చిన్నారెడ్డికి టికెట్ ఇచ్చారు. దీంతో అక్కడ మేఘారెడ్డి రెబల్‌గా పోటీ చేస్తే... కాంగ్రెస్‌కు నష్టం జరుగుతోంది. మహబూబ్‌నగర్‌లో సైతం కాంగ్రెస్‌కు ఎదురు గాలి వీస్తోంది. మహబూబ్‌నగర్‌లో యెన్నం శ్రీనివాస్‌రెడ్డికి కాంగ్రెస్‌నుండి టికెట్ వచ్చింది. దీంతో స్థానిక నాయకులు అయిన సంజీవ్‌ముదిరాజ్, ఎన్‌పి వెంకటేష్, మాజీ డీసీసీ అధ్యక్షులు ఒబేదుల్లా కోత్వాల్‌లు యెన్నం శ్రీనివాస్‌రెడ్డికి ఏ మేరకు సహకరిస్తారో చూడాలి.

నవంబర్ 30 వరకు యజ్ఞంలా పని చేయాలి : మంత్రి

మహబూబ్ నగర్ : ఈ నెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేయాలని, ఈ ఎన్నికల కోసం ఒక యజ్ఞంలా



పనిచేయాలని మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ పార్టీ కేడర్ ను కోరారు. శుక్రవారం పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు చందు వరప్రసాద్, సంపత్ కుమార్, చిన్న రాజు ఆధ్వర్యంలో టౌన్ యువకులు విష్ణు వరప్రసాద్, బబ్లుగౌడ్, బీమా యాదవ్, భాను, మదన్, మురళి, సహ సుమారు 50 మందికి పైగా మంత్రి వి శ్రీనివాస్ గౌడ్, మాజీ మంత్రి పి చంద్రశేఖర్ సమక్షంలో అధికార పార్టీలో చేరారు. మున్సిపల్ చైర్మన్ కేసి నర్సింహులు, కౌన్సిలర్ రామ్ లక్ష్మణ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు శివరాజ్, సిటీ కేబుల్ వ్యవస్థాపకుడు, ప్రభాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ- రాజాపూర్

మండలంలోని తిర్మలపూర్ గ్రామ పంచాయతీలోని నర్సంపల్లి తాండకి చెందిన మాజీ సర్పంచ్ కేతవత్ గోపాల్ నాయక్ (85) అనారోగ్యంతో మర ణించారు. మృతికి బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు.అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ. 5వేల ఆర్థిక సహాయన్ని యువ సేన సభ్యుల ద్వారా అందించారు. కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ శంకర్ నాయక్, లస్కర్, భాస్కర్, రెడ్యా, తిరుపతి, సూర్య, మోహన్, రవీందర్, రాజారాం, నరేష్, సిరిధర్, శివాజీ, రవి, శ్రీను, ఠాగూర్ నాయకులు, యువసేన సభ్యులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్ మృతి

నవతెలంగాణ- బాలానగర్

రాజాపూర్ మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్ 85 శుక్రవారం ఉదయం నర్సంపల్లి తండాలో మృతి చెందినట్లు తిరుమలాపూర్ సర్పంచ్ మహిపాల్ రెడ్డి తెలిపారు. డిసిఎంఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి కృషితోనే అతను ఎస్టీ రిజర్వేషన్ సర్పంచ్ చేయాలని తెలిపారు.

సైన్స్ ప్రదర్శనకు మాంటిస్సోరి విద్యార్థి ఎంపిక

అలంపూర్ : అలంపూరు పట్టణంలోని మాంట స్సోరి పాఠశాలలో 2022-23 విద్యాసంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పి.దీపిక అనే విద్యార్థిని జపాన్ లో నిర్వహిస్తున్న అంతర్జాతీయ సకురా సైన్స్ ప్రదర్శనలో పాల్గొంటున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. నాగలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2019లో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఇన్ స్పేర్ ఎగ్జిబిషన్ ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబరిచి 2020లో రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని జాతీయ స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ కి ఎంపిక కావడం జరిగిందని అన్నారు. అనంతరం 2021లో ఢిల్లీలో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ ప్రదర్శనలో అంతర్జాతీయ స్థాయి సైన్స్ ప్రదర్శనకు ఎంపికై దేశ ప్రథమ పౌరురాలైన ద్రౌపది ముర్ము ద్వారా ప్రశంసలు అందుకున్నారని తెలిపారు.

వాడ వాడలా ..గులాబీ హోరు

జడ్చర్ల : ఎన్నికల ప్రచారం లో భాగంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నేడు జడ్చర్ల పట్టణం 11వ వార్డు లో విస్తృతంగా ఎన్ని కల ప్రచారం నిర్వహి ంచారు.ఈ సంద ర్భంగా ప్రజలు



పెద్ద సంఖ్యలో హాజరై అపూర్వ స్వాగతం పలికారు.రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటువేసి తనను అఖండ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన టిఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ - హన్వాడ

మండల పరిధిలోని పులిగుండు తండాలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే ఎ నం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ నాయకులు లింగం నాయకతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని పేదలకు భూములు ఇల్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీని అన్నారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ పేదలకు సంక్షేమ పథకాలతో పాటు వ్యవసాయ భూములు పంపిణీ చేస్తే నేడు తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ వాటిని లాక్కున్నాడని అన్నారు విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ తో పాటు ఆరోగ్యశ్రీ వంటి పథకాలు ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని ఈరోజు వరకు ఆయన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణయ్య యాదవ్ మాజీ మండల అధ్యక్షుడు వెంకటయ్య జిల్లా నాయకులు పాల్గొన్నారు

బీఆర్ఎస్‌లో చేరిక

రాజాపూర్ : రాజాపూర్ మండలం, సింగమ్మగూడా గ్రామపంచాయతీ, కెమ్య నాయక్ తాండ కు చెందిన రమేష్ నాయక్, సోంలా నాయక్, శ్రీను నాయక్ మరో 40 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే డా.సి.లక్ష్మారెడ్డి అభివృద్ధి కార్యక్రమాలకు, ఆకర్షితులై నేడు యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి, మోహన్ నాయక్, పార్టీ మండల్ ప్రెసిడెంట్ శ్రీశైలం యాదవ్, సర్పంచ్ చాంది నర్సింహ నాయక్, వెంకట్ నాయక్, అభిమన్యు యువసేన మండలాధ్యక్షులు రమకృష్ణ గౌడ్ తదితరులు ఉన్నారు.

నవాబుపేట్ పోలీస్ స్టేషన్‌లో ఏసీబీ సోదాలు

నవతెలంగాణ - బాలానగర్

నవాబుపేట మండల పోలీస్ స్టేషన్ లో శుక్రవారం ఏసీబీ సోదాలు సుమారు గంట సేపటి క్రితం పోలీస్ స్టేషన్ కు వచ్చిన సంబంధిత ఏసీబీశాఖ అధికారులు నేరుగా స్టేషన్ లోకి వెళ్లి సోదాలు నిర్వహించారు. పోలీస్ స్టేషన్ లో పని చేస్తున్న ఎస్సై పురుషోత్తం పై అవినీతి ఆరోపణలు వచ్చినందున ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నట్లు భావిస్తున్నారు. అయితే ఇప్పటివరకు ఆయన పై ఎవరు ఫిర్యాదు చేశారనే విషయం బయటకు పొక్కకపోవడంతో ఇదే విషయమై మండలంలో అందరూ చర్చించుకుంటున్నారు. ఏసీబీ సోదాలకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. సోదాలు జరుగు తున్నందున స్టేషన్ లోకి ఇతరులెవరిని అనుమతించడం లేదు.

నవతెలంగాణ

3

సమగ్ర తెలుగు దినపత్రిక

గద్వాల, నారాయణపేట

శనివారం | నవంబర్ 4,2023 | www.navatelangana.com

6న గద్వాలకు సీఎం రాక



జోగులాంబ గద్వాల; జోగుళాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలో గౌరవనీయులైన రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు ఈ నెల 6వ తేదిన జిల్లా పర్యటనకు రానున్న సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఐజ రోడ్ లో ఉన్నా మార్కెట్ యార్డ్ వెనుకాల ఆవరణలో నిర్వహించే భహిరంగ సభ స్థలాన్ని , వాహనాల పార్కింగ్ ప్రదేశాలను జిల్లా ఎస్పీ రితిరాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీమాట్లాడుతూ.... ముఖ్య మంత్రి గారి పర్యటన సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని, విధుల్లో ఉన్న పోలీసు అధికారుల సిబ్బంది సంయమానం పాటించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ముఖ్య మంత్రివర్యుల పర్యటన సజావుగా అయ్యేటట్లు చూడాలని పోలీసు అధికారులకు తెలిపారు. ఎస్పీ గారితో పాటు అదనపు ఎస్పీ శ్రీ ఎస్.రవి గారు, డి.ఎస్పి శ్రీ వెంకటేశ్వర్లు గారు, సాయుధ దళ డి . ఎస్పీ శ్రీ ఇమ్మనియోల్ గారు,గద్వాల్ సి. ఐ శ్రీనివాస్ గారు, పట్టణం ఎస్సై లు శ్రీ కాంత్ , షుకూర్ లు ఉన్నారు.

6న ప్రజా ఆశ్వీరద సభను విజయవంతం



ధరూర్ ;ఈనెల 6వ తేదీన ఉదయం 11:00 గంటలకు ప్రజా ఆశీర్వాద సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మాన్య శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు హాజరు అవుతున్నారని బండ్ల సాయి సాకేత్ రెడ్డి తెలిపారు. బండ్ల సాయి సాకేత్ రెడ్డి, వైస్ ఎంపిపి సుదర్శన్ రెడ్డి, ధరూర్ మండల పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్, రైతు సమితి అధ్యక్షుడు ఈశ్వరయ్య గద్వాల పట్టణంలోని మార్కెట్ యార్డ్ వెనక భాగంలో జరిగే ఈనెల 6వ తేదీన ఉదయం 11:00 గంటలకు ప్రజా ఆశీర్వాద సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మాన్య శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు హాజరు అవుతున్నారని బండ్ల సాయి సాకేత్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మండల బి అర్ ఎస్ నాయకులు అన్ని గ్రామాల సర్పంచ్ లు, ఎంపిటిసి లు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

సరితమ్మకు గద్వాల మిని డిసిఎం అసోసియేషన్ సభ్యులు మద్దతు

ధరూర్ : గద్వాల మిని డిసిఎం అసోసియేషన్ సభ్యులతో ఆత్మీయ సమ్మేళనం గద్వాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ నిర్వహించారు.. అసోసియేషన్ సభ్యులతో సరితమ్మ మాట్లాడుతూ అణగారిన వర్గాల బహుజన బిడ్డగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చిన మద్దతు కోరి వచ్చిన అసోసియేషన్ సభ్యులు ఆశీర్వదించమని సరితమ్మ అభ్యర్థించారు..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అసోసియేషన్ సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.అసోసియేషన్ సభ్యులు సానుకూలంగా స్పందించి ఈ సారి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సరితమ్మకు అసోసియేషన్ సభ్యులు వారి కుటుంబ సభ్యుల మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్ బాబు గద్వాల మిని డిసిఎం అసోసియేషన్ అధ్యక్షుడు నడిపి చెన్నయ్య, వైస్ ప్రెసిడెంట్,రాజు,రాము,నరేష్, యునిస్,శ్రీనివాస రెడ్డి, జనార్ధన్ రెడ్డి, శివ,దేవరాజు, రాముడు, పరుశ,శ్రీను, అమీన్, వెంకన్న, సాగర్,పరుశ,తిమ్మప్ప, జమ్మిచేడు ప్రసాద్, వెంకటేష్, సీతాలు,నరిసింహులు తదితరులు ఉన్నారు

పాఠశాలను పరిశీలన

ఉండవల్లి : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాధికారి సిరాజుద్దీన్ అకస్మాత్తుగంగా తనిఖీ చేశారు. శుక్రవారం 69 తరగతిలో జాతీయ సమర్థ్యాల పరీక్షల పర్యవేక్షణలో భాగంగా పరిశీలన చేశారు. విద్యార్థుల విద్య అభివృద్ధి పాఠంశాలను విద్యార్థులతో ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టాడు. అనంతరం మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి ప్రభుత్వ నిబంధనల మేరకు నాన్యత మైన భోజనాలు వడ్డించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజనాలను పరిశీలించి అన్నము ఆకుకూరలను పరీక్షించగా తృప్తిగా ఉన్నట్లు అధికారి తెలియజేశారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా ఇష్టంగా చదువుకునే విధంగా కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శివప్రసాద్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

గట్టు : గద్వాల పట్టణంలోని జెడ్పి చైర్ పర్సన్ క్యాంప్ కార్యాలయంలో 5వ వెంకటోముపల్లి వార్డు బిజెపి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ భర్త తిరుపతయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల రాజశేఖరరెడ్డి,జమ్మిచేడు కౌన్సిలర్ శరద సురేష్, జమ్మిచేడు ఆనంద్, కాంగ్రెస్ పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా డీసీసీ బి ఉపాధ్యక్షులు వరలక్ష్మి వెంకటస్వామి గౌడ్ పాతపాలెం శ్రీనివాస్ గౌడ్, నాగరాజు,హన్మంతు నాయక్,ఎకే వెంకటన్న,ఆనంద్ గౌడ్, రవి,వెంకట్ తదితరులు ఉన్నారు.

కారు మనదే, సర్కారు మనదే

ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



జోగులాంబ గద్వాల :గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల పరిధిలోని నీలిపల్లి గ్రామంలో శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ గద్వాల అభ్యర్థి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గ్రామాలలో పర్యటిస్తూ కెసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ఎన్నికల ప్రచారంలో వివరిస్తూ ప్రజల మధ్యకు వెళ్తున్నారు.నీలిపల్లిగ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. గజమాలతోఘనంగా సత్కరించారు..నీల్లిపల్లి గ్రామంలో బిజెపి కాంగ్రెస్ పార్టీ నాయకులు 50 మందికి పైగా బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే ...తెలంగాణ ప్రభుత్వం ద్వారా కేసీఆర్ గారి నాయకత్వంలో అన్ని వర్గాలకు, పార్టీలకు అతీతంగా ప్రతి ఇంటికి సంక్షేమం అందించిన ఘనత కేసీఆర్ గారికే దక్కుతుంది అన్నారు.

లిఎన్నో ఏళ్ల దశాబ్దాల కల ఈ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమైందని తెలిపారులి.

గతంలో వ్యవసాయం అంటే దండగ ప్రభుత్వాలు నేడు వ్యవసాయం అంటే పండగ అని నిరూపించిన గొప్ప నాయకుడు కేసీఆర్ నవంబర్ 6వ తేదీన జరిగే సీఎం కెసిఆర్ గారి మహాసభ ను పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గారు కోరారు. మరోసారి సీఎంగా కేసీఆర్ గారిని, ఎమ్మెల్యేగా నన్ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో.... రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్ రాములు, ఎంపీపీ రాజారెడ్డి జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ వీరన్న, చైర్మన్ తిమ్మారెడ్డి, మండలం పార్టీ అధ్యక్షులు వెంకటన్న, మండలం రైతు బంధు సమితి అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, మండలం సర్పంచులు సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, సర్పంచ్ ,ఎంపిటిసి , రాజు , గోపాల్ రెడ్డి, ఆలయం కమిటీ చైర్మన్ రామకృష్ణ, సింగిల్ విండో వైస్ చైర్మన్ విష్ణు,ఉప సర్పంచ్ , ఉప సర్పంచ్ మరియమ్మ, వార్డు మెంబర్లు రాజు, సుజనమ్మ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి, జిల్లా ఉప సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు రంజిత్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సీతారాం రెడ్డి, సత్యం రెడ్డి , పటేల్ ప్రభాకర్ రెడ్డి, శేషం పల్లి నర్సింహులు, విక్రమ్ సింహారెడ్డి, దివాకర్ రెడ్డి అజమ్ , నరసింహారెడ్డి, తూం కృష్ణ రెడ్డి, రమేష్ రెడ్డి, రాంచంద్రారెడ్డి , చక్రం రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,నరేందర్, వెంకటేశ్వర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,ఆంజనేయులు ,వెంకటేశ్వర్ రెడ్డి, జీవన్ రెడ్డి , ఆంజనేయులు కురుమన్న, భాస్కర్, నారాయణ , మహబూబ్ ఆలీ, ఎల్లప్ప, , ప్రభాకర్ రెడ్డి,సూర్య గౌడ్ తిమలేష్ రామన్ గౌడ్, వీరేష్ గౌడ్, భాస్కర్ గౌడ్ , సుధాకర్, గౌడ్ , రాధాకృష్ణారెడ్డి, శేషాద్రి నాయుడు, మధు నాయకి, మోనేష్ మారోజు, చక్రధర్ రెడ్డి, సాయి శ్యామ్ రెడ్డి , రాజు ఏకాంబరెడ్డి, వెంకటన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు పుష్పరాజు,మాజీ ఎంపీటీసీ దౌలన్న, బి ఆర్ ఎస్ నాయకులు పెద్దకిష్టన్న,ఎలీషా,మదిలేటి, తిమప్ప, భావని ప్రసాద్, మధుసూదన్ రెడ్డి, రమేష్ , వీరేష్ రాంగోపాల్ , కర్ణ, అన్ని మండలం పార్టీ యూత్ అధ్యక్షులు ప్రవీణ్, పురుషోత్తం రెడ్డి, సంతోష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మహేష్ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నడిగడ్డ హక్కుల పోరాట సమితిలో చేరిక

నవతెలంగాణ- ధరూర్

గద్వాల పట్టణంలోని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో ధరూర్ మండలంలోని ఓబులోనిపల్లి, కె.టి.దొడ్డి మండలంలోని రంగాపురం తాండ, ఈర్లబండ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ మరియు బిజెపి నాయకులు,కార్యకర్తలు 150 మంది నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్స మక్షంలో సమితిలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్



మాట్లాడుతూ..నడిగడ్డ ప్రాంతంలో ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీ,పేద వర్గాల తరపున ప్రశ్నించే గొంతుకగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి వేదికగా పెద్ద ఎత్తున పోరాటం చేస్తూ రాబోయే రోజుల్లో గద్వాల నియోజకవర్గం నుండి వచ్చే ఎన్నికల్లో పోటీలో నిలబడి గద్వాల కోటపైన బహుజన జెండా ఎగురవేయుటకు ఈ సందర్భంగా నడిగడ్డ ప్రజలు పూర్తి మద్దతు తెలిపి ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు. మహనీయుడు డాక్టర్. అంబేద్కర్ గారు ఇచ్చిన ఓటు అనే బలమైన ఆయుధంతో బంగ్లా కుటుంబాలకు బుద్ధి చెప్పాలని కోరారు. నడిగడ్డలో ఆత్మగౌరవం, విద్యా,వైద్యం,అభివృద్ధి,సంక్షేమం దిశగా ముందుకు కొనసాగుదామని తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్లు త్వరగా ఇవ్వండి

నవతెలంగాణ ఉండవల్లి.

రైతుల పంటలు ఎండిపోకుండా కాపాడుకు నేందుకు ట్రాన్సార్మర్లు తొందరగా మంజూరు చేయా లని రైతులు విద్యుత్తు వినియోగ దినోత్సవ సందర్భంగా సమావేశంలో తెలిపారు. శుక్రవారం నాడు అల్లంపూర్ చౌరస్తా లోని సబ్ డివిజన్ కేంద్రంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. విద్యుత్తు ఏడి చిన్న మబుల్ ఆధ్వర్యంలో లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై చర్చించారు. విద్యుత్తు సమస్యలు అంటే అడిగి తెలుసుకున్నారు. సమస్యలు పై పెద్దగా స్పందించకపోవడంతో సమావేశము ప్రశాంతంగా పూసింది. కార్యక్రమంలో ఆయా మండలాల్లోని విద్యుత్తు ఇంజనీర్లు. సూపర్వైజర్లు లైన్మెన్లు సిబ్బంది పాల్గొన్నారు.

6 న ప్రజా ఆశీర్వాద సభ

నవతెలంగాణ గట్టు

గద్వాల పట్టణంలోని మార్కెట్ యార్డ్ వెనక భాగంలో జరిగే ఈనెల 6వ తేదీన ఉదయం 11:00 గంటలకు ప్రజా ఆశీర్వాద సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు హాజరు అవుతున్నారని గట్టు మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు బాసు హనుమంతు నాయుడు తెలిపారు ఈసందర్భంగా గట్టు మండలం ఆలూరు, రాయపురం, పెంచికలపాడు, వివిధ గ్రామాలలో ప్రజాప్రతినిధులతో సమావేశం అయి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. అలాగే గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు, కార్యకర్తలు గ్రామాల్లో తిరుగుతూ ప్రజల దగ్గరకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించి ముఖ్యమంత్రి సభకు భారీ ఎత్తున తరలి వచ్చేందుకు కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు అన్ని గ్రామాల సర్పంచ్ లు, ఎంపిటిసి లు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు కాంగ్రెస్

గట్టు : మండలం కొత్తపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ పథకాలకు గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ పథకాలను వివరిస్తు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బహుజన నాయకురాలు సరితమ్మ కు ఓటు వేయాలని జాతీయ కాంగ్రెస్ కేకేసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి రవి నాయుడు ప్రజలను కోరారుఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరియు రావన్న అనుచరులు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌లోకి చేరిక

ధరూర్ : జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయం నందు ధరూర్ మండల పరిధిలోని నీల హళ్లి గ్రామానికి చెందిన బిజెపి, కాంగ్రెస్ పార్టీ నా యకులు కార్యకర్తలు తిమ్మప్ప నాగన్న నడిపితే చిన్న వెంక టన్న మల్దకల్ ,జంగన్న మహేష్ చిన్న గోపాల్, దేవ దాస్ జయన్న రాముడు కర్ణ భీమేష్ సుందర్ రాజు ఆ పార్టీలను విడిచి నేడు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్ రాములు వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి ఆలయం కమిటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సీడ్ పత్తి రైతుల సమస్యలను రాజకీయ పార్టీల మేనిఫెస్టోలో చేర్చాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జీ.కే ఈదన్న



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల ప్రాంత సీడ్ పత్తి రైతుల సమస్యలను రాజకీయ పార్టీల మేనిఫెస్టోలో చేర్చాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జీ.కే ఈదన్న అన్నారు. జోగులాంబ గద్వాల కేంద్రంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో శుక్రవారం తెలంగాణ రైతు సంఘం జిల్లా బాధ్యుల సమావేశం శివన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఈదన్న మాట్లాడుతూ గద్వాల నడిగడ్డ ప్రాంతం పత్తి విత్తనాలు ఉత్పత్తి చేయడంలో వాటిని దేశంలో అన్ని రాష్ట్రాలకు ఎగుమతి చేయడంలో ప్రసిద్ధిగాంచిందని, దీని తెలంగాణ ప్రభుత్వం గతంలో గద్వాల ప్రాంతాన్ని సీడు అబ్బుగా మార్చి ఇక్కడ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసి ఈ ప్రాంత రైతు సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పారే కానీ గద్వాల ప్రాంతంలో అదే రైతుల ఓట్లతో గెలిచిన ప్రజా ప్రతినిధులు వారి సమస్యలపై మాట్లాడకపోవడం పురస్కరించకపోవడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం ఎర్ర తెగులు వైరస్ వల్ల వేల ఎకరాలను రైతులు పంట నష్టపోతున్నారని వాటికి నష్టపరిహారం ఇప్పించడంలో పాలకులు ఏనాడు కృషి చేయలేదన్నారు. దానివల్ల రైతులు పెద్ద ఎత్తున వేల లక్షల రూపాయలు నష్టపోవాల్సి వస్తుందని పెట్టుబడుల సైతం విపరీతంగా పెరిగినాయని కానీ ప్యాకెట్ ధర 700 మాత్రం పెంచడం లేదన్నారు. అలాగే పంటలకు భీమా సౌకర్యం జిన్నింగ్ అయిన తర్వాత రెండు నెలల్లో డబ్బులు ఇవ్వడం కంపెనీలకు రైతు మధ్య అగ్రిమెంట్ రాతపూర్వక ఒప్పందం చేయించడంలో పాలకులు విఫలం చెందారని తెలిపారు. ఈ ఎన్నికలోనైనా గద్వాల ప్రాంత సీటు పత్తి రైతుల సమస్యల మీద స్పష్టమైన హామీ ఇచ్చి పరిష్కారం కొరకు కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో విత్తన యాక్టు చట్టం తీసుకొచ్చి సీడ్ పత్తిని దాని పరిధిలోకి తీసుకురావాలన్నారు. అలాగే వర్షాలు లేకపోవడంతో పెద్ద ఎత్తున పంటలు ఎండిపోయాయని తక్షణమే ప్రాంతాన్ని కరువు జిల్లాగా ప్రకటించి, ఈ ప్రాంత రైతులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు శివన్న, వీవీనరసింహ, తిమ్మప్ప, నరసింహులు,వెంకటన్న, పాండురంగ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి అడ్డాగా తయారు చేస్తా : కసిరెడ్డి

నవతెలంగాణ -కల్వకుర్తి

కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి అడ్డాగా మార్చి, నియోజకవర్గ రూపురేఖలు పూర్తిగా మారుస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మరోసారి అధికార పార్టీ నాయకులు ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని, వారి మాటలు నమ్మి మోసపోవద్దని ఆయన కోరారు. తలకొండపల్లి మండలంలోని ఖానాపూర్ గ్రామంలో శుక్రవారం నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన బీఆర్ఎస్ బిజెపి పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా వేసి సాధారంగా ఆహ్వానించారు. అనంతరం నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చేతగానితనం వల్ల కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి విషయంలో పూర్తిగా వెనుకబడిపోయిందని ఆయన మండిపడ్డారు. నేను ఎమ్మెల్యేగా ఎన్నికైన వెంటనే విద్య, వైద్యం, సాగునీరు, ఉపాధి అవకాశాలపై ప్రత్యేక దృష్టి సారించి వాటి పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. విద్యాభివృద్ధికి ప్రత్యేకంగా దృష్టి సారించి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. పుట్టిన గడ్డపై ప్రజలకు సేవలు అందించడానికి రాజకీయాలకు రావడం జరిగింది తప్ప మరొక ఉద్దేశం లేదని ఆయన చెప్పారు. కొంతమంది స్వార్థపరుల వల్ల రాజకీయాలు భ్రష్టు పట్టి పోయాయని, అబద్దాలు, మాయ మాటలతో ప్రజలను మభ్యపెడుతూ పబ్బం కడుపుతున్నారని అలాంటి వారి విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. వారి మాటలు నమ్మి మోసపోతే నియోజకవర్గం మరో ఐదేళ్ల అభివృద్ధి విషయంలో వెనుక పడుతుందని ఆయన అన్నారు. పాలమూరు ఎత్తిపోతల పథకం ద్వారా నియోజకవర్గంలో మిగిలిన గ్రామాలకు సాగునీరు అందించి తీరుతానని అన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ప్రధాన కాలువ నిర్మాణం పూర్తి చేయించడంలో ఎంతో శ్రమ పడ్డారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 2018 నుంచి కేఎల్ఐ పనులు ముందుకు సాగలేదని ఆయన అన్నారు.



కొల్లాపూర్‌లో గెలుపు ఎవరిదో ?

- 11952లో కమ్యూనిస్టు అభ్యర్థిగా రామచంద్రారెడ్డి గెలుపు
- ఆ తర్వాత రెండుసార్లు పోటీ చేసిన సురవరం సుధాకర్ రెడ్డి
- మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మధ్య గట్టి పోటీ



నవ తెలంగాణ-
మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

కొల్లాపూర్ లో చాలాకాలం రాజుల కాలం లో ఉన్నది ఆ తర్వాత స్వతంత్రం వచ్చిన తర్వాత కొల్లాపూర్ లో మొట్ట మొదటిసారి కమ్యూనిస్టు నాయకుడు రామచంద్రారెడ్డి పిడిఎఫ్ తరఫున పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి శాంతాబాయిని 1596 ఓట్ల తేడాతో ఓడించారు. కొల్లాపూర్ ప్రాంతంలో అభ్యుదయ బదులు సోషలిస్టులు కమ్యూనిస్టు పార్టీకి చెందినవారు ఎక్కువగా ఉంటారు. ఇప్పటికీ ఈ ప్రాంతంలో అనేకచోట్ల వీరి ప్రాబల్యం ఉంటుంది. సీపీఐ(ఎం) ,ప్రజాసంఘాలు కొల్లాపూర్ లో గెలుపోటములను నిర్ణయిస్తారు అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఒకసారి సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి జబ్బర్ కొల్లాపూర్ నుండి పోటీ చేస్తే నాలుగు వేలకు పైగా ఓటు వచ్చాయి. ఇప్పుడు ఇంకా కమ్యూనిస్టు పార్టీల బలం మరింత పెరిగింది. 1957లో మరోసారి జి రావు పిడిఎఫ్ నుండి పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి ఎం నర్సింగరావు చేతిలో 9345 ఓట్ల తేడాతో ఓడిపోయారు. 1962లో నూ జీ రావు పిడిఎఫ్ నుండి పోటీ చేసి కే రంగదాసు చేతిలో 1342 ఓట్ల తేడాతో ఓడిపోయారు. 1967 లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన బి నరసింహారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి రంగదాసు పై 1572 కోట్ల తేడాతో గెలుపొందారు. 1972లో స్వతంత్ర అభ్యర్థి కే రంగదాసు కాంగ్రెస్ అభ్యర్థి కొత్త వెంకటేశ్వరరావు పై 3558 ఓట్ల తేడాతో గెలుపొందారు. 1978లో కాంగ్రెస్ నుండి పోటీ చేసిన కొత్త వెంకటేశ్వరరావు జనతా పార్టీ నుండి పోటీ చేసిన రంగదాసు పై 1468 ఓట్ల తేడాతో గెలిచారు. 1983లో కాంగ్రెస్ ఐ అభ్యర్థి గుత్తా వెంకటేశ్వరరావు టీడీపీ అభ్యర్థి బి కే రెడ్డి పై 12708 ఓట్ల తో గెలిచారు. 1985 లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన కొత్త వెంకటేశ్వరరావు సిపిఐ అభ్యర్థిగా పోటీ చేసిన సుధాకర్ రెడ్డి నీ 200499 ఓట్ల తేడాతో ఓడించారు. 1989లో కొత్త రామచంద్రరావు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి అభ్యర్థి సూరవరం సుధాకర్ రెడ్డి పై 9159 ఓట్ల తేడాతో గెలుపొందారు. 1994లో కే మధుసూదన్ రావు టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెస్ అయ్యే అభ్యర్థిగా పోటీ చేసిన కొత్త రామచంద్ర రావు పై 33774 ఓట్ల తేడాతో గెలుపొందారు. 1999లో జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి టిడిపి అభ్యర్థి కే మధుసూదన్ రావు పై 535 ఓట్లతో ఓడించారు. 2004 లోను జూపల్లి కృష్ణారావు అదే మధుసూదన్ రావు పై 3040 ఓట్లతో గెలుపొందారు. 2009లో 2012లో 2014లో ఆయన వరుసగా విజయం సాధించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత రెండోసారి జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ ఇచ్చిన బీరం హర్షవర్ధన్ రెడ్డి జూపల్లి కృష్ణారావు పై 15000 ఓట్ల తేడాతో ఓడించారు.



కొల్లాపూర్
అనగానే మనకు వామపక్ష ఉద్యమాలు గుర్తుకు వస్తాయి.సోషలిస్టు భావజాలానికి కేంద్రబిందువైన కొల్లాపూర్. గతంలో రాజుల వారి ఏలుబడిలో ఉండేది. 1947లో మనకు స్వాతంత్రం వచ్చిన తర్వాత జరిగిన మొదటిసారి ఎన్నికల్లో ప్రజాతంత్ర ఐక్య సంఘటన నుంచి కమ్యూనిస్టు నాయకులు రామచంద్రారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి శాంతాబాయి పై 1596 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. ఆ తర్వాత 1957 పీడీఎఫ్ నుంచి 1962లో సీపీఐ నుంచి రంగదాసు పోటీ చేసి ఓడిపోయారు. 1985, 1989 లో సీపీఐ జాతీయ నాయకులు సురవరం సుధాకర్ రెడ్డి పోటీ చేసి ఓటమిపాలయ్యారు.స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయిన ఇక్కడ ప్రజా ఉద్యమాలకు కేంద్ర బిందువుగా కొల్లాపూర్ నిలిచింది. ఆ తర్వాత జరుగుతున్న ఎన్నికల్లో డబ్బు ప్రవాహం సరళీకరణ ఆర్థిక విధానాల వల్ల రాజకీయ పార్టీల నాయకులు ఓటర్లను ప్రభావితం చేసి గెలుస్తూ వస్తున్నారు.

2023లో హోరా హోరీ



కొల్లాపూర్ లో 2023 లో జరిగే శాసనసభ ఎన్నికలు పోరాపూరియా ఉండే అవకాశాలు ఉన్నాయి. బీరం హర్షవర్ధన్ రెడ్డి కాంగ్రెస్ నుండి గెలిచిన తర్వాత మూడు నెలలు తిరగకుండానే గులాబీ కండువా కప్పుకున్నారు. బీఆర్ఎస్ జూపల్లిని క్రమంగా దూరం పెట్టింది. అయినా జూపల్లి పట్టు వీడకుండా స్థానిక సంస్థల ఎన్ని కలు జడ్పీటీసీ, ఎంపీటీసీలు, మున్సిపాలిటీ ఎన్నికలలో తన సత్తా చాటారు. అధికార పార్టీ కంటే అధికంగా సీట్ల ను గెలిపించారు. అయినా అధికార పార్టీ జూపల్లి వైపు చూడలేదు. దీంతో మనస్థాపానికి గురైన జూపల్లి బీఆర్ఎస్ కు గుడ్ బై చెప్పి కాంగ్రెస్‌లో చేరారు. కొల్లాపూర్ లో కాంగ్రెస్, టీఆర్ఎస,బీజేపీ , బీఎస్పీ లు తలపడనున్నాయి. మొదటి నుంచి తన క్యాడర్ కాపాడుకుంటూ అధికార పార్టీకి ధీటుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. 6 గ్యారంటీల పేరుతో ప్రజల్లోకి వెళ్తున్నారు. అనేక సంక్షేమ పథకాల పేరుతో అధికార పార్టీ ప్రచారం చేస్తుండగా తనకు జరిగిన అన్యాయం తో పాటు కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రానికి దేశానికి ఎటువంటి సేవలు అందించిందో ప్రజలకు వివరిస్తూ వస్తున్నారు. అధికార పార్టీ నాయకు లకు ముచ్చెమటలు పట్టేలా జూపల్లి తన ప్రచారా న్ని నిర్వహి స్తున్నారు.

చెరువులలో 'జలకళ '

బాలానగర్ : రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు మిషన్ కాకతీయ ఏర్పాటు చేయటంతో నేడు భూగర్భ జలాలు పెరిగినాయి చెరువులలో వండర్ మట్టి తీయడం ఎమ్మెల్యేలు ఎంపీలు మండల నాయకులు మట్టి తీసేటప్పుడు పాల్గొన్నారు. గతంలో చెరువులో మట్టి కూరుకుపోయి ముండ్ల కంపలతో పేరుకుపోవడంతో నీరు నిలువ ఉండేది కాదు. నేడు మిషన్ కాకతీయ ఏర్పాటు చేయటంతో చెరువులలో వండ్రు మట్ట తీయటం కంపచెట్లను తొలగించడంతో



చెరువు కట్ట చేయడంతో నీరు వృధా వెళ్లకుండా నిల్వ ఉండటంతో నేడు బోరు బావులలో భూగర్భ జలం మట్టం పెరిగింది జంతు జీవరాశులకు కూడా ఎక్కడపడితే అక్కడ మీరు దొరుకుతుంది. బాలానగర్ ఉమ్మడి మండలంలో ఐదు నోటిఫైడ్ చెరువులు 96 చిన్న తరహా కుంటలు ఉన్నాయి రెండు వాగులు ఉన్నాయి వాగులలో చెక్ డ్యాములు ఏర్పాటు చేయడంతో నీటిమట్టం పెరగటమే కాకుండా ఇతర బోరుబావులకు నీటిమట్టం పెరగటంతో ఈ సంవత్సరం రైతులు అధికంగా వరి పండిస్తున్నారు కొంతమంది రైతులు వాగులగుంట నీరు వృధా పోకుండా బోరుబావులతో మక్కా జొన్నలు సాగు చేశారు గతంలో ఇలాంటి పరిస్థితి ఉండేది కాదు నేడు మిషన్ కాకతీయ ఏర్పాటు చేయటంతో భూగర్భ జలాలు పెరిగాయి రైతులు పుష్కలంగా బోరుబావుల కింద పంటలు పండించుకుంటున్నారు

వెల్దండలో జంపు.. జిలానీలు..

- బీఆర్ఎస్..టు..కాంగ్రెస్.. కాంగ్రెస్..టు.. బీఆర్ఎస్..
- పార్టీల కండువాలు మార్చుతున్న నాయకులు

నవ తెలంగాణ- వెల్దండ

వెల్దండ మండలంలో ఇటీవల అధికార పార్టీ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తుండడంతో రాజకీయం మరింత రసవతారంగా మారింది. ఎమ్మెల్సీ నారాయణరెడ్డి వెల్దండ మండలం నుండే తన అనుచర వర్గంతో పార్టీని బలోపేతం చేసే దిశగా పనిచేస్తున్నారు. మరోవైపు అధికార పార్టీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పార్టీలు మారిన నాయకులను కాదని కార్యకర్తలతో ఎలాగైనా ఎన్నికల్లో గెలవాలనే కోణంలో ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ప్రధానంగా మండలంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరడంతో మరోవైపు కాంగ్రెస్ పార్టీ నాయకులు టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. ఇరు పార్టీలలోని మండల ముఖ్య నాయకులు ఎలాగైనా మా పార్టీని గెలిపించుకోవాలని ఉద్దేశంతో నాయకులను కార్యకర్తలను బలవంతంగా ఆయా పార్టీలలో చేర్చుకుంటున్నారు. దీంతో మండలంలో పొద్దున అయితే బీఆర్ఎస్ కండువా కప్పుకోవడం, తిరిగి సాయంత్రం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుంటూ నాయకులు , కార్యకర్తలు దర్శనమిస్తున్నారు. బీఆర్ఎస్.. టు.. కాంగ్రెస్.. కాంగ్రెస్..టు.. బీఆర్ఎస్.. యూటర్న్ ల పర్వం కొనసాగుతుందని మండల ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. వెల్దండ మండలంలో ఇలాంటి సంఘటనలు ప్రతిరోజు పునరావృతమవుతున్నాయి. ఇటీవల పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపీపీ పుట్టరామ్ రెడ్డి , వైస్ ఎంపీపీ అనిల్ కుమార్ , అలాగే కాంగ్రెస్ పార్టీకి కిసాన్ సెల్ మండల అధ్యక్షులు చిమ్ముల తిరుపతిరెడ్డి ఇంటికి వెళ్లి మరి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పగా , మరుసటి రోజు వెల్లడం మండల కేంద్రంలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీ మరోసారి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్న సంఘటనలో ఇందుకు నిదర్శనం. ఏదేమైనా 2023 శాసనసభ ఎన్నికలు కల్వకుర్తి నియోజకవర్గం లో నీ వెల్లండ మండలంలో ఒంకింత అయోమయం, గందరగోళ పరిస్థితుల మధ్య జరిగే అవకాశం ఉందని మండల వాసులు చర్చించుకుంటున్నారు.



విలక్షణ రాజకీయ తీర్పులకు వేదికైన కల్వకుర్తి నియోజకవర్గం లో నాయకుల , కార్యకర్తల జంప.. జిలానీల..పర్వం కొనసాగుతుంది. ప్రధానంగా కల్వకుర్తి నియోజకవర్గం రాజకీయ కేంద్ర బిందువు అయిన వెల్దండ మండలంలో నాయకుల రాజకీయ క్రీడలు ఉపందుకున్నాయి. అధికార బీఆర్ఎస్ పార్టీ నాయకులు , అధికారం చేజిక్కించుకోవాలనే కాంగ్రెస్ పార్టీ నాయకుల రాజకీయ ప్రచారాలు మండలంలో హల్.. చల్.. చేస్తున్నాయి.

కూచకుళ్ల...రాజీనామా మాట నిలబెట్టుకో...!

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగం జనార్థన్ రెడ్డి

నవతెలంగాణ- కందనూలు

కూచకుళ్ల దొడ్డి దారిన కాంగ్రెస్ లోకి వచ్చారు రాజీనామా మాట నిలబెట్టుకోలేదు మోసం చేసి టిక్కెట్లు సంపాదించలేదు రాజేష్ రెడ్డికి కాంగ్రెస్ సభ్యత్వం లేదు. రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి అన్నారు. తన నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అన్నారు. మర్రి జనార్ధన్ రెడ్డికి పూర్తి మద్దతు ఇస్తున్నా గతంలో కాంగ్రెస్ ఎంఎల్సీగా ఉండి బీఆర్ఎస్ లోకి వెళ్లగా ఈసారి బీఆర్ఎస్ ఎంఎల్సీగా ఉండి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. కూచకుళ్ల కౌన్సిల్ లో ఒక్కరోజూ నోరు మెదపలేదురాజేష్ రెడ్డికి కనీస అవగాహన లేదు.పదవి కోసమే కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. మీ ఎన్నికల ప్రణాళిక ఏంటో చెప్పాలి. ఎంజీకేఎల్ఐ ఐదు పంపులు నడిపితేనే సార్థకత ఉంటుంది. పాత, కొత్త శ్రేణులు సమిష్టిగాస్థానిక సంస్థల్లోనూ అర్హతను బట్టి సముచిత స్థానం ఇవ్వడం జరుగుతుంది.ఎంఎల్సీ పదవికి తక్షణం రాజీనామా చేయాలి. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నాగం శశిధర్ రెడ్డి అర్థం రవి లక్ష్మయ్య హమీద్ తదితరులు పాల్గొన్నారు



కాంగ్రెస్‌లో టికెట్ల లొల్లి ?

- టీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు లాంచనమే?
- వనపర్తి నియోజకవర్గంలో ఆసక్తికర పరిణామాలు



నవతెలంగాణ- పెబ్బేరు

వరుసగా రెండు పర్యాయాలు తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ అధికారాన్ని చేపట్టింది. అభివృద్ధి సంగతి ఎలా ఉన్నా పార్టీ పట్ల వ్యతిరేకత ఉండడం సహజమే కానీ దాన్ని సొమ్ము చేసుకోవాల్సిన కాంగ్రెస్ పార్టీ ఇద్దరు అభ్యర్థులు టికెట్ కోసం పోటీపడు తుండడంతో అధికార టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గెలుపు లాంచనమే అన్నట్లుగా ఉంది. వనపర్తి నియోజకవర్గం లో గడచిన ఐదు సంవత్సరాలలో సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధికి బాటలు వేశారు. రాష్ట్రవ్యాప్తంగా అధికార పార్టీకి కాంగ్రెస్ పార్టీ గట్టి పోటీని ఇస్తుండటం ఒకింత కేసీఆర్లో సైతం కాంగ్రెస్ పార్టీ బలపడుతుండడం వల్ల భయం పుట్టుకుంది. బీఆర్ఎస్ మేనిఫెస్టో పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉన్నప్పటికీ వనపర్తి నియోజకవర్గం లో మాత్రం నిరంజన్ రెడ్డికి అనుకూలంగానే ఉంది అని చెప్పవచ్చు. అందుకు కాంగ్రెస్ పార్టీలో చిన్నారెడ్డి, మెగా రెడ్డి మధ్య ఉన్న టికెట్ల పంచాయతీ నిరంజన్ రెడ్డికి మేలు చేస్తుంది. ఈసారి ఎన్నికల్లో లక్ష ఓట్ల మెజార్టీ సాధించాలని మంత్రి నిరంజన్ రెడ్డి పట్టుదలతో ఉన్నారు. ప్రచారాన్ని సైతం ఇప్పటికే జోరుగా నిర్వహిస్తున్నారు. మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి సైతం నియోజకవర్గంలో పర్యటించి నిరంజన్ రెడ్డి గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు. అధికార పార్టీ ప్రచారంలో దూసుకు పోతున్నప్పటికీ ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలో మాత్రం ఇప్పటికి టికెట్ల పంచాయతీ కొనసాగడం ఆ పార్టీకి మైనస్ గా కనపడుతుంది. పెద్దమందడి ఎంపీపీ మెగా రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటి నుండి కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపారు. వనపర్తిలో కాంగ్రెస్ పార్టీ తరఫున తనకే టికెట్ వస్తుందని భావించి అనతి కాలంలోనే నియోజక వర్గంలోని అన్ని గ్రామాల్లో కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన చిన్నారెడ్డికి కంటే బలం బాగా పెంచుకున్నారు. కానీ అధిష్టానం వనపర్తి టికెట్టు చిన్నారెడ్డి కేటాయిస్తున్నట్లు ప్రకటించడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విస్మయానికి లోనయ్యారు. మేఘారెడ్డి టికెట్ కేటాయించాలని సభలు నిర్వహించి మరి అధిష్టానానికి సవాలు విసురు తున్నారు. పార్టీ టికెట్ రానియెడల ఇండిపెండెంట్గా సైతం నిలబడేందుకు మెగా రెడ్డి పై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఒత్తిడి తెస్తున్నారు. గురువారం వనపర్తి లో నియోజకవర్గస్థాయిలో కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాన్ని చిన్నారెడ్డి నిర్వహించగా, అందుకు దీటుగా పెబ్బేరు శ్రీరంగాపూర్ మండలాలకు సంబంధించి పెబ్బేర్ లో మెగా రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి తన బలం చూపించారు. సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చినందున ఈసారైనా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు పార్టీ శ్రేణులు కృషి చేస్తున్నారు. కానీ వనపర్తి నియోజకవర్గంలో మాత్రం టికెట్ కోసం చిన్నారెడ్డి మెగా రెడ్డి వర్గం పోటీ పడుతుండడంతో సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కి అనుకూలంగా ఉండే అవకాశాలు లేకపోలేదు. కాంగ్రెస్ పార్టీ వనపర్తి టికెట్ చిన్నారెడ్డికి కేటాయించగా, టికెట్ తనకే వస్తుందని మేఘారెడ్డి వర్గం భావిస్తుంది. అధిష్టానం ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సిందే. వనపర్తి నియోజకవర్గంలో మాత్రం కాంగ్రెస్ పార్టీ తరఫున చిన్నారెడ్డి పోటీలో ఉంటే నిరంజన్ రెడ్డి గెలుపు నల్లేరు మీద నడకే అన్నట్లుగా ఉండనుందని ప్రజలు భావిస్తున్నారు. ఒకవేళ మేఘ రెడ్డికి టికెట్ వస్తే గట్టి పోటీ ఉండే అవకాశం లేకపోలేదు అనే వాదన వినిపిస్తుంది. నేడు, రేపు దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. టిఆర్ఎస్ అభివృద్ధి మంత్రం పనిచేస్తుందా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు ఎన్నికల్లో పనిచేస్తాయో వేచి చూడాల్సిందే.





సోషల్ మీడియాలో ఏవి నిజాలు..?



రేవల్లి : అభ్యర్థులు ఎవరికి వారు గా సోషల్ మీడియా నిర్వహణ కోసం ప్రత్యేకంగా సిబ్బందిని నియమించు కుంటున్నారు. కొందరు ఏకంగా ఫ్లెక్సీ మిషన్‌లను సైతం కొనుగోలు చేసి, సిబ్బందిని ఏర్పాటు చేసు కుని ప్రింటింగ్ వేయిస్తున్నారు. ప్రధాన మీడియా కన్నా కూడా సోషల్ మీడి యాపైనే ఎక్కువ ఆధాం ^పడుతున్నారు. యూట్యూబ్, ఫేస్‌బుక్, షేర్‌చాట్ రీల్స్ తయారు చేయించి మరీ చక్కర్లు కొట్టి స్తున్నారు. ప్రత్యర్థి వైఫల్యాలను ఎండగట్టే రీతిలో ఆసక్తికరమైన మీమ్స్‌ను సైతం రూపొందిస్తున్నారు. ప్రభుత్వ పథకాల్లో లోపాలపై విపక్షాలు దృష్టి సారిస్తుండగా.. విపక్షాలు అధికారంలో ఉన్నప్పుడు విస్మరించిన అభివృద్ధి పనుల దృశ్యాలను నాడు- నేడుగా అధికారపక్షం ప్రచారం చేస్తున్నది. గడప గడపకు కాంగ్రెస్ రూపంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేసే అభివృద్ధి సంక్షేమంపై ప్రచారం చేసు కుంటున్నారు. అలాగే, ఈ తొమ్మిదేండ్లలో చేసిన అభివృద్ధిపై బీఆర్ఎస్ ప్రచారం నిర్వ హిస్తోంది. కాగా ఇప్పటి నుంచే ప్రధాన పార్టీలు పడుతున్న ఈ ప్రయా సలపై జనం ఆసక్తిగా చర్చించు కుంటున్నారు. ప్రధాన మీడి యాలను మర్చిపోయి అబద్ధాల రూపంలో వచ్చిన సోషల్ మీడియాపై చూస్తూ ఏది నిజం, ఏది అబద్ధం తెల్వనంత మైకంలో మునిగిపోతున్నారు. ప్రధానమైన మీడియాలో ఒక క్రైమ్ జరిగితే దాని గురించి స్పష్టంగా పోలీస్ అధికారులతో మాట్లాడి నిజం తెలుసుకొని న్యూస్ రాస్తారు. కారణం వారి యొక్క సంస్థలు నియమ నిబంధనలతో కూడి పత్రికలు మరియు ఎలక్ట్రానిక్ మీడియా ఉంటాయి. మరి సోషల్ మీడియాలో ఏం నిజాలు ఉంటాయో ఏమి అబద్ధాలు ఉంటాయో ఆలోచించాలి. ప్రధానమైన మీడియాలో ఏమైనా వార్తలు వస్తే, ఆ న్యూస్ కవర్ చేసిన వారికి ఫోన్ చేసి మాట్లాడుతాం. మరి సోషల్ మీడియాలో వస్తే ఎవ్వరిని అడుగుతారు అని జనాలు మాట్లాడు కుంటున్నారు.

జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

బాలానగర్ : బాలానగర్ మండల పరిధిలోని గుండె డు పలు గిరిజన తండాలో శుక్రవారం టిఆర్ఎస్ కార్యకర్తలు వినూత రీతిలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధిలోని జీడిగుట్ట తండా, పంచాం గాల గడ్డ తండాలలో వాయువేగంగా ప్రచారం చేపట్టిన యువజన విభాగం సీనియర్ వ్యవస్థాపకులు కేసీఆర్ పథకాలను ప్రజలకు వివరిస్తూ గడపగడపకు విస్తృత ప్రచారం చేపట్టారు. బాలానగర్ జెడ్పిటిసి సభ్యురాలు కళ్యాణి గిరిజన నాయకుడు లక్ష్మణ్ నాయక్ నేరళ్లపల్లి ఎంపిటిసి లింగు నాయక్ తో పాటు పలువుర ఉపాధి కూలీల వ్యవసాయ పొలంలో పత్తి తీస్తూ ప్రచారం నిర్వహించారు.. కార్యక్రమంలో యువజన విభాగం ముఖ్య నాయకులు వ్యవస్థాపకులు మల్లేష్ , పట్నం రాజుగా శివానంద రెడ్డి , జమీర్ పాషా , దుబ్బ కృష్ణ , లింగం , రాఘవేందర్ రెడ్డి , శంకర్, భూపాల్ రెడ్డి, రవి జాదవ్, కిషన్ నాయక్, మొల్గర శ్రీకాంత్, హరీష్, షమీం శ్రీకాంత్ రెడ్డి యువజన విభాగం నాయకులు పాల్గొన్నారు.



పత్తి తీస్తూ ప్రచారం చేస్తున్న టిఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

6

నాగర్ కర్నూల్

శనివారం | నవంబర్ 04, 2023 | www.navatelangana.com

కొల్లాపూర్ బీసీవైపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాటమోని తిరుపతమ్మ

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ నియోజకవర్గంలోని గత కొన్ని రోజులుగా కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన ఎమ్మెల్యే అభ్యర్థుల లిస్టులో తన పేరు లేనందున కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీకి పనిచేసి కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు రానందున కాంగ్రెస్ పార్టీపై నిరాశకు గురైన కాటమోని తిరుపతమ్మ గురువారం బీసీవైపి భారత చైతన్య యువజన పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీలో చేరడం జరిగింది ఇక కొల్లాపూర్ నియోజక వర్గం నుంచి బీసీవైపి నుండి బరిలో ఉండబోతున్నట్లుగా తెలిపారు. అనంతరం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొల్లాపూర్ నియోజకవర్గంలోని బహుజన వాదం ఎల్లప్పుడూ ప్రతి బీసీ ఎస్టీ ఎస్సీ మైనార్టీల బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేస్తూ సమాజంలో నిలవాలన్న కోరిక ఉన్నందున ఈ పార్టీలో చేరడం జరిగిందని ఆమె తెలిపారు కొల్లాపూర్ నియోజక వర్గ ప్రజలు ఇప్పటికైనా రెడ్ల దొరలకు తగిన బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా ఆమె మాట్లాడడం జరిగింది కొల్లాపూర్ గడ్డ పైన గత 50 సంవత్సరాల నుండి రెడ్ల, దొరలు పరిపాలించి నియోజకవర్గానికి చేసిందేమీ లేదంటూ సొంత లాభాల కొరకే రాజకీయ ముసుగు వేసుకొని వచ్చి నియోజకవర్గ ప్రజలను మోసం చేస్తున్నారని ఆమె అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు మరొకసారి గుర్తు చేశారు ఒక్క అవకాశం ఇచ్చి చూడండి కొల్లాపూర్ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని ఆమె ఈ సందర్భంగా కొల్లాపూర్ నియోజకవర్గ ప్రజలను కోరడం జరిగింది.

ఖోఖోలో జిల్లా క్రీడాకారులు ప్రతిభ

కందనూలు : ఉమ్మడి జిల్లా అండర్-14 బాలికలు ఖోఖో టోర్నమెంట్ గద్వాల జిల్లా జడ్పీహెచ్ఎస్ పాతపాలెం జరిగిన టోర్నమెంట్లో నాగర్‌కర్నూల్ జిల్లా క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచి వనపర్తి జిల్లాపై విజయం సాధించి ద్వితీయ బహుమతిని సాధించారు. ఈ క్రీడాకారులను జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్. గోవిందరాజు, జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్యూరిటి. పాండు, ఎస్ పి సి సెక్రెటరీ ప్రసాద్ గౌడ్, అధ్యక్షులు నిరంజన్ వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటయ్య,ప్రకాష్, పురంచంద్, రమేష్,. సత్యనారాయణ, లక్ష్మి అభినందించారు.

విద్యా వాలంటీర్లకు గౌరవ వేతనం

తెలకపల్లి : నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి సహకారంతో దాసర్ల శరత్ చొరవతో మండల పరిధిలోని లక్నారం ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న విద్యా వాలంటీర్లకు 2023-24 విద్య సంవత్సరానికి సంబంధించి గౌరవ వేతనాన్ని శుక్రవారం అందజేసినట్లు గ్రామ సర్పంచ్ సాయి పల్లవి తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మన్యం బక్కయ్య, ప్రధానోపాధ్యాయులు గజేంద్ర శ్రీనివాస్, ఉపాధ్యాయులు బిఆర్ఎస్ గ్రామ నాయకులు దాసర్ల నిరంజన్ శ్రీరాములు మన్యం ఖాసిం కురుమయ్య ఎండి రఫీ దూల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కంపచెట్ల తొలగింపు

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని వెన్నచర్ల గ్రామం నుంచి నాగపూర్ రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు పెరగడంతో ప్రయాణికులకు మరియు వ్యవసాయానికి వెళ్లే రైతులకు, రైతు పండించిన ధాన్యాన్ని తీసుకువచ్చేందుకు వెళ్లే ఎడ్లబండ్లకు, ట్రాక్టర్లకు, మహిళలకు ఇబ్బందులు కలుగుతున్నాయని బిఆర్ఎస్ యువ నాయకులు మాజీ సర్పంచ్ పవన్ కుమార్ శర్మకు, మద్దనిగేరి శ్రీనివాసులకు గ్రామస్తులు రైతులు మహిళలు తెలుపగా వారు వెంటనే స్పందించి తమ స్వంత ఖర్చులతో శుక్రవారం రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంపచెట్లను జెసిపితో తొలగించడం జరిగింది. తాము అడిగిన వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించినందుకు గ్రామస్తులు యువ నాయకులు మాజీ సర్పంచ్ పవన్ కుమార్ శర్మకు, శ్రీనివాసులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కొండయ్య చారి, కమ్మరి శివ, వంగూరి జనార్ధన్, గుజ్జుల ఆంజనేయులు, కే.లింగం, బండారి సాయిలు, మద్దని రాము, బండారి శేఖర్, దేవరపాగ చిన్న పాల్గొన్నారు.

గువ్వల గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం



ఉప్పునుంతల : మండలంలోని రాయిచేడ్ గ్రామంలో శుక్రవారం ఎస్సీ కాలనీలో గువ్వల బాలరాజు గెలుపు కోసం అచ్చంపేట నియోజకవర్గంలో ముచ్చటగా మూడోసారి గులాబీ జెండా ఎగురవెయ్యడానికి బిఆర్ఎస్ నాయకులు గడప గడపకు ప్రచారంలో పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు తిరుపతి, మధు, అంజనేయులు, శేఖర్, బాలరాజు, సాయి, రంజిత్, విఘ్నేష్, సిద్ధు, వెంకటయ్య, సాయిలు, రాములు, పర్వతాలు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల ఆకస్మిక తనిఖీ

బిజినేపల్లి : మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను వ్యవసాయశాఖ ఏడీఏ రమేష్ బాబు, మండల వ్యవసాయశాఖ అధికారి నీతిరెడ్డిలు శుక్రవారం ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇన్పుట్ డీలర్లు విధిగా స్టాక్ రికార్డులు, ఎరువులు, క్రిమి సంహారకాలు, విత్తనాల విక్రయాల నమోదును ఎప్పటికప్పుడు రికార్డుల్లో నమోదు చేయాలని ఆదేశించారు. స్టాక్ రికార్డుల్లో నమోదు చేసిన వివరాల మేరకు ఎరువుల నిల్వ లేకుంటే శాఖపరమైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు లైసెన్సు రద్దు చేస్తామని హెచ్చరించారు. అలాగే నిషేధిత క్రిమి సంహారకాలను, విత్తనాలను విక్రయిస్తే క్రిమినల్ కేసులు చేయిస్తామని అన్నారు.

అసెంబ్లీ ఎన్నికలకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల

నవ తెలంగాణ-కందనూలు



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ గెజిట్ నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా నాగర్ కర్నూల్ అసెంబ్లీ నియోజకవర్గం 81 రిటర్నింగ్ అధికారి వెంకట్ రెడ్డి 11గంటల నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైనట్లు శుక్రవారం ఆర్ఓ కార్యాలయంలో నోటీస్ బోర్డులో ఎన్నికల గెజిట్ను ప్రదర్శించారు. నాగర్‌కర్నూల్ 81 అసెంబ్లీ నియోజకవర్గానికి నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైనట్లు ఆయన తెలిపారు. నామినేషన్ల దాఖలుకు ఈ నెల 10 చివరి తేదీ, 13న నామినేషన్ల పరిశీలన జరుగుతుందని, అభ్యర్థులు ఈ నెల 15లోగా తమ పేర్లను ఉపసంహరించుకోవచ్చు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి దశలోనూ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలన్నారు.

ఆశీర్వదించి గెలిపించండి అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కే రాజేష్ రెడ్డి



నవతెలంగాణ-తెలకపల్లి

ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే వారికి అందుబాటులో ఉండి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని నాగర్‌కర్నూల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గోలగుండం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన 6 గ్యారంటీ ప్రజా ఆకర్షిత పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసిలు సుమిత్ర, రోహిణి, సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, మాజీ ఎంపీటీసీ మొగిలి నిరంజన్, మాజీ సర్పంచ్ లు వంశవర్ధన్ రావు, బాలగౌడ్, మండల పార్టీ నాయకులు గుగ్గిళ్ళ ప్రకాష్, సైదులు , రామస్వామి, సుధాకర్ రావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి పని చేస్తాం..

నవతెలంగాణ -కల్వకుర్తి



తెలుగుదేశం పార్టీ అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి పనిచేస్తామని టిడిపి కల్వకుర్తి నియోజకవర్గ కన్వీనర్ యాదిలాల్ అన్నారు. పట్టణంలో శుక్రవారం టిడిపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని భవిష్యత్ కార్యాచరణ పై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో చంద్రబాబు నాయుడు నిర్ణయం మేరకు నియోజకవర్గంలో పని చేస్తామన్నారు. పరిస్థితుల కారణంగా ఈసారి తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ పోటీ చేయడం లేదని చంద్రబాబు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు వారు తెలిపారు. తెలంగాణలో ఇప్పటికి తెలుగుదేశం పార్టీ బలమైన ఓటు బ్యాంకు కలిగి ఉందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు తిమ్మయ్య, కృష్ణయ్య, వజ్రాలింగం, కృష్ణయ్య, సతీష్, నరేష్, పాండు గౌడు, సాయిబాబు, ఎండి కాజా, పరిపూర్ణాచారి తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీకి ఒక్కసారి అవకాశం ఇవ్వండి

తిమ్మాజిపేట : బీఎస్పీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు అందుతాయని నాగర్‌కర్నూల్ జిల్లా బీఎస్పీ అసెంబ్లీ ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల పరుశరాములు అన్నారు. మండలంలోని గుమ్మకొండ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ఇంటింటికి బీఎస్పీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఎస్పి ప్రకటించిన 10అంశాలు పేదలకు ఒక ఎకరం భూమి ప్రజలందరికీ ఉచిత వైద్యం బెల్టుషాపుల బంద్ మైనార్టీలకు చట్ట సభల్లో సీట్లు భూములకు అసైన్డ్ భూములకు పూర్తి హక్కులు మండలానికో అంతర్జాతీయ స్థాయి పాఠశాల ఐదేళ్లలో 10 లక్షల ఉద్యోగాలు పోడు భూములకు పట్టాలు బిసిలకు చట్ట సభల్లో 70సీట్లు అర్హులైన నిరుపేద కుటుంబాలకు 10లక్షల రూపాయలతో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తామని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సురేందర్ రాజు శంకర్ రమేశ్ బాలు రామకృష్ణ శివ నాగరాజు బాలు అహ్మద్ పాల్గొన్నారు.

కలిసికట్టుగా పనిచేసి గులాబీ జెండా ఎగురవేయాలి : మున్సిపల్ చైర్మన్

నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

మునిసిపాలిటీ పరిధిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసే రాబోయే ఎన్నికలలో కల్వకుర్తి గడ్డపై గులాబీ జెండా మరోసారి ఎగురవేయాలని మున్సిపల్ చైర్మన్ సత్యం అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 11, 12 వ వార్డులకు సంబంధించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటు వేయించే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పే మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఆయన అన్నారు. మరోసారి జైపాల్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించి కేసీఆర్‌కు గిఫ్టుగా ఇద్దామన్నారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ షాహిద్, మాజీ చైర్మన్ శ్రీశైలం, కౌన్సిలర్లు చైతన్య కిషోర్ రెడ్డి, భోజిరెడ్డి, సింగల్ విండో చైర్మన్ జనార్దన్ రెడ్డి, యాదగిరి, వెంకటేష్, మాధవ రెడ్డి, పరమేష్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



బడికి బై కొట్టి ప్రచారానికి జై కొట్టి



బల్మూరు : మండల కేంద్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇరు పార్టీల వారు ప్రచారాలు చేసుకుంటున్నారు. అందులో భాగంగానే విద్యార్థి బడికి ఎగనామం పెట్టి బడికి వెళ్లకుండా ప్రచారంలో చేరడం పట్ల బడికి బై కొట్టి ప్రచారంలో జై కొడుతున్నావా అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉండగా ప్రచారంలో పిల్లలను సైతం ఉపయోగించుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రతిపక్ష పార్టీల వారు చర్చించుకుంటున్నారు. పార్టీలలో ప్రచారంలో చిన్న పిల్లలను దూరంగా ఉంచాలని తల్లిదండ్రులు కూడా వారికి నచ్చజెప్పి ప్రచారంలో తిరగకుండా చూసుకోవాలని అదేవిధంగా కార్యకర్తలు కూడా చిన్న పిల్లలను ప్రచారంలో పాల్గొనకుండా చూసుకోవాలని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

నిజాయితీ నిబద్ధతతో పని చేయాలి



వంగూరు : నిజాయితీ నిబద్ధతతో బాధ్యతాయుతంగా ప్రతి ఒక్కరూ పని చేయడంతో పాటు మెలగాలని మండల ఐకెపి మేనేజర్ నాగ రమేష్ తెలిపారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మహిళ పొదుపు సంఘాల వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మేనేజర్ రమేష్ మాట్లాడుతూ లంచం ఇవ్వటం లంచం అడగటం నేరమని అవినీతికి ఎక్కడ కూడా చోటు ఇవ్వకుండా నిజాయితీతో మెలగాలని అవగాహన కల్పించారు. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు లో ఎక్కడైనా అవకతవకలు జరిగినా సిబ్బంది లంచాలు అడిగిన తమ దృష్టికి తీసుకురావాలని వారు సూచించారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ శరత్, అజిత్ మహిళా సంఘాలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
7
వనపర్తి
శనివారం | నవంబర్ 04, 2023 | www.navatelangana.com

దేవరకద్ర నియోజకవర్గ అబివృద్ధి ఆలకే సాధ్యం



మంలో మండల ఉపాధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, రైతు కో-ఆర్డి నేటర్ రాములుగౌడ్, గ్రామ అధ్యక్షులు శాంత మూర్తి, నాయ కులు బోయిని శ్రీను, చింతకాయల శ్రీను, రాజు పాల్గొన్నారు.

- అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం

మదనాపురం : దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధి ఆల వెంకటేశ్వర్ రెడ్డికే సాధ్యమని సర్పంచ్ వాకిటి బ్రహ్మయ్య సత్యం తెలిపారు. మండలంలోని అజ్జకోలు గ్రామంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఏనాడు రాష్ట్ర ప్రజలను పట్టిం చుకోని కాంగ్రెస్ ఇప్పుడు అధికారంలోకి వస్తే అభివృద్ధి చేస్తామ నడం విడ్డూరమన్నారు. కాంగ్రెస్ పాలనలో పైరవీ కారులే ఆధి పత్యం చెలామణి చేశారన్నారు. రాష్ట్ర ఏర్పాటు తరువాత నియోజకవర్గంలో ఆల వెంకటేశ్వర్ రెడ్డి సారథ్యంలో ప్రజా సంక్షేమం జరిగిందన్నారు. 6న దేవరకద్రలో జరిగే కేసీఆర్ బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలిరావాల న్నారు. కార్యక్ర



కేంద్ర ప్రభుత్వ బలగాలతో తనిఖీలు

పెబ్బేరు : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కేంద్ర ప్రభుత్వ బలగాలతో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్సై జగదీశ్ రెడ్డి తెలి పారు. శుక్రవారం పురపాలక కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తా దగ్గర ఏర్పాటు చేసిన తనిఖీ కేంద్రం వద్ద కేంద్ర ప్రభుత్వ బలగా లతో వాహనాలను తనిఖీలు నిర్వహించామన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నగదు తరలింపును అరికట్టేందుకు ఎన్నికల నిబంధనల ప్రకారం తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. 50వేలకు మించి నగదు తీసుకెళ్లేవారు అందుకు సంబంధించిన ఆధారాలు చూపించాలని లేనిపక్షంలో నగదును సీజ్ చేస్తామని ఎస్సై అన్నా రు. ఇప్పటికే అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టు షాపులపై దాడులు నిర్వహించినట్లు తెలిపారు.

మద్యం నియంత్రణకు వెరిట్ యాప్

ఆత్మకూరు : నవంబర్ 30న జరిగే రాష్ట్ర శాసనసభ ఎన్నికల దృశ్య నకిలీ మద్యం వచ్చే అవకాశం ఉన్నందున ఈ నేపథ్యంలో మద్యం బాటిల్ వివరాలు తెలుసుకునేందుకు వెరేటి యాప్ ఉపయోగించుకోవచ్చని ఆత్మకూరు ఎక్సైజ్ సీఐ బాలరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీనికిగాను ఫోన్లో గూగుల్ ప్లే స్టోర్ నుండి వెరైటీ యాప్ డౌన్లోడ్ చేసుకుని, ఈ యాప్ లోనే స్కానర్ ద్వారా మద్యం బాటిల్ మూతపై ఉన్న స్టిక్కర్ను స్కాన్ చేసినట్ల యితే ఆ బాటిల్ ఏ మద్యం షాప్‌కు చెందినది, దాని ధర, బ్యాచ్ నెంబర్ తదితర వివరాలు తెలుస్తుందని కావున ఇట్టి యాప్‌ను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. అదేవిధంగా అక్రమ మద్యం నిలువలు, సరఫరా మొదలైన ఫిర్యాదులకు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 18004252523కు ఫోన్ చేసి తెలుప గలరని, తెలియపరచిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతా యని వారు తెలిపారు.

కొనసాగుతున్న బిఆర్ఎస్ ప్రచారం

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో శుక్రవారం బిఆర్ఎస్ ప్రచారం కొనసాగింది. ఈ సందర్భంగా టిఆర్ఎస్ మేనిఫెస్టోలో ప్రకటించిన అంశాలు ఇంటింటికి తిరుగుతూ ఓటర్లకు తెలియ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గడ్డమీద శ్రీనివాసులు, నరసింహా, వాసు, జగదీష్, శేఖర్, జగదీష్, రియాజ్ అలీ, కొత్త బోయ శేఖర్, జగదీశ్వర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ ఎన్నికలకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల

- రిటర్నింగ్ అధికారి ఎస్.తిరుపతి రావు



నవతెలంగాణ-వనపర్తి

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియకు సంబంధించి శుక్రవారం ఉదయం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసినట్లు వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గం-78 రిటర్నింగ్ అధికారి ఎస్.తిరుపతి రావు తెలిపారు. శు క్రవారం ఉదయం 11గంటల నుంచి నామినేషన్ల ప్రక్రి య ప్రారంభమైనట్లు ప్రకటించారు. వనపర్తి ఐ.డి. ఓ.సి. ఆర్డీ కార్యాలయంలో నోటీస్ బోర్డ్‌లో ఎన్నికల గెజిట్‌ను ప్రదర్శించారు. వనపర్తి-78 అసెంబ్లీ నియోజ కవర్గానికి నామినేషన్ల దాఖలుకు నవంబర్ 10 చివరి తేదీగా ప్రక టించారు. ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. ఆదివా రం 5వ తేదీన ప్రభుత్వ సెలవు కావ డంతో ఆదివారం నామినేషన్లు స్వీకరించబడవు. నవంబర్ 13వ తేదీన ఉదయం 11గంటల నుండి అదనపు కలెక్టర్ రెవెన్యూ వారి కార్యాలయం రూమ్ నెంబర్ 6లో నామినేషన్ల పరిశీ లన జరుగుతుందని గెజిట్‌లో పేర్కొన్నారు. నామినేష న్ల ఉపసంహరణ చేసుకునేవారు నవంబర్ 15న మధ్యాహ్నం 3గంటల లోపు అభ్యర్థి చేత రాతపూర్వకంగా ఇవ్వాల్సి ఉంటుందన్నారు. నవంబర్ 30వ తేదీన ఉద యం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు గెజిట్‌లో పేర్కొన్నారు.



గులాబీ గూటికి వలసల పర్వం

- మంత్రి సమక్షంలో పార్టీలో చేరికలు

వనపర్తి : నియోజకవర్గ పరిధిలో జరిగిన అభివృద్ధి పను లను చూసి స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీలోకి వలసల పర్వం కొనసాగుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి మండల పరిధిలోని నాచహళ్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కావలి రాములు, బీఆర్ఎస్ పార్టీ శిక్షణ తరగతుల జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్, టిడిపి పార్టీలకు చెందిన 15 మంది నాయకులు గురువారం జిల్లా పార్టీ కార్యాలయం వద్ద రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ముందుగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల యువజన సంఘం అధ్యక్షుడు చిట్యాల రాము, సర్పంచ్ భాగ్యలక్ష్మి, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఎదుగుదలే మహిళ సమస్యలకు పరిష్కారం

- మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ ఎస్సీ



నవతెలంగాణ-వనపర్తి

మహిళలు ఆర్థికంగా ఎదగడంతోనే సమస్యలను పరిష్కరించుకోగలరని మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ ఎస్సీ శ్రీవాణి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని అరుణ్ జ్యోతి ప్రైవేట్ కళాశాల లోని విద్యార్థిని విద్యార్థులకు బేటి బచావో బేటి పడావోలో కార్యక్రమంలో భాగంగా శ్రీవాణి మాట్లాడారు. విద్యార్థులు చదువు పై లక్ష్యం, జీవిత ఆశయం అనే అంశాలపై అవగాహన కల్పించారు. మహిళలకు ఏదైనా సమస్య వస్తే హెల్ప్ లైన్ నెంబర్స్ 18100 109814567 పై ఫిర్యాదు చేయాలని అవగాహన కల్పించారు. ఫైనాన్స్ ఫెసిలిటీ సుమ మాట్లాడుతూ సమాజంలో మహిళ ఆర్థికంగా ఎదిగినప్పుడే ఇలాంటి సమస్యలనైనా అధిగమించవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్ భాస్కర్, కాలేజ్ ప్రిన్సిపల్ ప్రీతం, సిబ్బంది పాల్గొన్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠాపనకు విరాళం

ఆత్మకూరు : అమరచింత మండల కేంద్రంలో ఈ నెల 14 నుండి 16 వరకు బొడ్రాయి ప్రతిష్ఠాపనను ఘనంగా నిర్వహిం చాలని రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రజనీ సాయిచంద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం అమరచిత పట్టణానికి వచ్చిన సందర్భంగా నిర్వాహకులకు రూ.50వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో నాగభూషణం గౌడ్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు పెరుగుతున్న ప్రజాదరణ : ఎమ్మెల్యే అభ్యర్థి జీఎంఆర్

నవతెలంగాణ-మదనాపురం

తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీని సాగనంపు తెనే ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందని మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జీఎంఆర్ అన్నారు. కురు మూర్తి దేవస్థాన కమిటీ సభ్యులు గోపిస్వామితో పాటు మదనాపురం దుప్పల్లి, శంకరమ్మపేట, నర్సింగాపురం తదితర గ్రామాల నుండి బిఆర్ఎస్ నాయకులు, ప్రజలు జిఎంఆర్, మాజీ ఎమ్మెల్యే సీత దయాకర్ రెడ్డి సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా మధు సూదన్ రెడ్డి మాట్లాడారు. ప్రజల కోసం పథకాలు అని చెప్పిన కేసీఆర్ హామీల అమలును తీర్చక పోవడమే కాకుండా తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మిగిల్చారన్నా రు. నిరుద్యోగం ఎక్కువై యువత అయోమయంలో ఉన్నారన్నారు. డబుల్ బెడ్రూమ్లు, గృహలక్ష్మి, బిసి, దళిత బంధు అంటు అమలు చేయకుండా అన్నిటినీ బందు చేసి మభ్యపెడుతున్నారని వెల్లడించారు. ఎంతో మంది పేదలు బిఆర్ఎస్ పాలనపై విరుచుకుపడుతున్నారని సూచిం చారు. కాంగ్రెస్ పార్టీ విధానాలు నచ్చి ఎంతో మంది ఆదరణ చూపుతున్నారన్నారు. ప్రజలందరు కాంగ్రెస్ పార్టీని ఆదరించి తమను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ చెప్పిన ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేసి ప్రజల మన్ననలు పొందుతానని జిఎంఆర్ అన్నారు.



కార్యక్రమంలో మండల అధ్యక్షులు గజ్జల నాగన్న, మండల ప్రధాన కార్యదర్శి జగదీష్, ఉపాధ్యక్షులు వడ్డే కృష్ణ, నాయకులు ఖాజా మైనద్దీన్, వేమన్న, సాయిలు, మనివర్ధన్ రెడ్డి, ఆవుల రాఘవేంద్ర, మహేష్ కుమార్, రామకృష్ణ, ప్రజలు, నాయకులు, పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు



ఆత్మకూర్ : ఆత్మకూరు మండల పరిధిలోని కత్తెపల్లి, ఆరెపల్లి వివిధ గ్రామాలకు చెందిన పలువురు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది .మక్తల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీలో మండల అధ్యక్షులు పరమేష్ ,పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు వారి ఆధ్వర్యంలో ఆరే పల్లి కిచెందిన మాజీ సర్పంచ్, డైరెక్టర్లు , కతే పల్లి చెందిన వివిధ పార్టీలకు చెందిన దాదాపు 60 మంది పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది .ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి స్వాగతించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్ ,వెంకటన్న, గణేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ఓటర్లే బుద్ధి చెబుతారు

నవ తెలంగాణ-వెల్దండ

జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లే బీఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ అన్నారు. శుక్రవారం వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..ఇన్నాళ్లుగా ప్రజలను మభ్యపెట్టి పాలన చేసిన బిఆర్ఎస్ నాయకుల వేషాలను ఓటర్లు అమ్మ పరిస్థితిలో లేరని ఆయన అన్నారు. మళ్ళీ ఊసరవెల్లి వేషాలతో గ్రామాల్లోకి వస్తు ఒట్టుడుగు తున్న బీఆర్ఎస్ నాయకులకు ప్రజలందరూ నిలదీసి బుద్ధి చెప్పాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం.మోతి లాల్ నాయక్ అన్నారు. శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయావకాశాలను చూసి జీర్ణించుకోలేని బిఆర్ఎస్ పార్టీ నాయకులు అవాకులు, చవాకులు వాగుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారని ఆయన హెద్దేవా చేశారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా జైపాల్ యాదవ్



అభివృద్ధిని గాలికి వదిలేసి భూ కబ్జాకోరులను ప్రోత్సాహించి ప్రజల భూములను కొల్లగొట్టిన చరిత్రలను ప్రజలు మరువలేదని అయన ఆరోపించారు. దేశ ప్రజలను ఒకే తాటిపై నడిపించి స్వాతంత్ర్యాన్ని సాధించి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర అకాంక్షను సాకారం చేసిన కాంగ్రెస్ పార్టీ వైపు ప్రజలందరూ నడిచి ప్రజాపాలనలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో తాలుకా కిసాన్‌సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు కోయ్యల పుల్లయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కాటిక రామస్వామి, బాణావత్ శంకర్ నాయక్, పోలే రాజు, సర్యా నాయక్, గోపాల్ నాయక్, మీసాల అంజయ్య, కోటి,అంజయ్య, వెంకటయ్య యాదవ్, యువజన కాంగ్రెస్ నాయకులు రవి నాయక్, చందు నాయక్ పాల్గొన్నారు.

నూతన బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని ఆపోలో షాపు పక్క న శుక్రవారం మండల బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు నూతన టిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని కొత్త పేట సింగిల్ విండో అధ్యక్షుడు కట్ట రాజేందర్ గౌడ్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పి నాగరాజు, మాజీ జెడ్పిటిసి సింగారం వెంకటయ్య యాదవ్, మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ జక్కుల నరసింహులు కలిసి ప్రారంభించారు. టిఆర్ఎస్ అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి గెలుపు కోసం సైనికుల పనిచేస్తూ మండలంలో అత్యధిక మెజార్టీని ఇచ్చి గెలుపు కోసం సహకరించాలని వారు ప్రజాప్రతినిధులకు సూచించారు. ఈ కార్యక్రమంలో దేవుని తిరుమలాపూర్ ఎంపీటీసీ ప్రతాపరెడ్డి, రామచంద్రయ్య, సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, గట్టయ్య, హర్షన్న యువసేన తాలూకా అధ్యక్షుడు రవి నాయక్, జై గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు గంగ్రావత్ నారాయణ గౌడ్, వెన్న చర్ల మాజీ సర్పంచ్ పవన్ కుమార్ శర్మ, గంట్రావుపల్లి గ్రామ అధ్యక్షులు చీర్ల కృష్ణయ్య సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, ప్రేమ్ రాజారావు నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రారంభం

• జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందపాల్

నవతెలంగాణ -వనపర్తి

వనపర్తి అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియకు సంబంధించి శుక్రవారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం ద్వారా నామినేషన్‌ల ప్రక్రియ ప్రారంభమైనట్లు జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం మీడియా సెంటర్ ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి, రిటర్నింగ్ అధికారి ఎస్.తిరుపతి రావుతో కలిసి ప్రెస్‌మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భం గా ఎన్నికల అధికారి వివరిస్తూ శుక్రవారం వనపర్తి ఐ.డి.ఒ.సి. ఆర్.ఓ కార్యాలయంలో నోటీస్ బోర్డ్‌లో ఎన్నికల గెజిట్‌ను పెట్టడం జరిగింది. నామినేషన్ల దాఖలుకు ఈ రోజు నుండి నవంబర్ 10వ తేది వరకు ప్రభుత్వ సెలవు రోజు తప్ప అన్ని కార్యాలయ దినాలలో ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందన్నారు. ఆన్లైన్ ద్వారా దరఖాస్తు



చేసుకునే వారు ప్రింటెడ్ కాపీలను విధిగా రిటర్నింగ్ అధికారికి 3గంటలలోపు అప్పగించాలన్నారు. నవంబర్ 13న ఉదయం 11గంటల నుండి అదనపు కలెక్టర్ రెవెన్యూ వారి కార్యాలయం రూమ్ నెం.6లో నామినేషన్ల పరిశీలన జరుగుతుందని పేర్కొన్నారు. నామినేషన్ల ఉపసంహరణ నవంబర్ 15న మధ్యాహ్నం 3 గంటల లోపు చేసుకోవచ్చు.నవంబర్ 30వ తేదీన ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సర్వీస్ ఓటర్లు, ఎన్నికల విధుల్లో ఉండే అధికారులు, సిబ్బందికి ఫారం 12డి ద్వారా పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు చేసి ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఓటు వినియోగించుకునే అవకాశం కల్పించడం జరుగుతుంద న్నారు. ఎక్కడైనా ఇబ్బందులు లేదా ప్రలోభాలు జరుగుచు నట్లు దృష్టికి వస్తె ప్రజలు, మీడియా మిత్రులు సి.విజిల్ యాప్, 1950, లేదా గ్రీవెన్స్ ద్వారా ఫిర్యాదులు ఇవ్వాలని సూచించారు. జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయినప్పటి నుండి జిల్లాలో ఎన్ఫోర్స్మెంట్ తనిఖీలు నిరంతరం జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటి వరకు వనపర్తి నియోజకవర్గంలో 1,12,37190 నగదు పట్టుకోవడం జరిగిందని సరైన ఆధారాలు చూపించిన వారికి తిరిగి ఇచ్చేయడం జరిగిందన్నారు. నామినేషన్ ప్రక్రియకు డిఎస్పీ స్థాయి అధికారితో బందోబస్తు ఏర్పాటు చేశామని, ర్యాలీలు ఎక్కువగా వస్తె మ్రరికుంట వద్దనే మరో చెక్ పాయింట్ ఏర్పాటు చేసి అవసరమైన వారిని తప్ప మిగిలిన వారిని నిలిపివేస్తామన్నారు.

తెలంగాణలో వేగంగా అభివృద్ధి

• రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ-వనపర్తి

తెలంగాణలో వేగంగా అభివృద్ధి జరుగుతోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక జరిగిన వేగవంతమైన అభివృద్ధి పనులను ప్రజల గుండెల నిండా ఆశీర్వదిస్తున్నారని మంత్రి చెప్పారు. వనపర్తి జిల్లా కేంద్రంలో శుక్రవారం ఉదయం మార్నింగ్ వాక్‌లో మంత్రి నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. నవీన, ఆధునిక పట్టణంగా వనపర్తి రూపుదిద్దుకుంటున్నదని చెప్పారు. జరుగుతున్న అభివృద్ధి ప్రజల కళ్ల ముందు కనిపిస్తున్నద న్నారు. వందేళ్ల భవిష్యత్ లక్ష్యంగా వనపర్తి పునాదులు నిర్మించామన్నారు. అనేక ఉన్నత విద్యాసంస్థలను తీసుకు వచ్చామన్నారు. మరిన్ని విద్యా సంస్థలు తీసుకురాబోతు న్నామన్నారు. పశువైద్య కళాశాల ఏర్పాటుకు ముఖ్య మంత్రి కేసీఆర్ హామీఇచ్చారన్నారు. ప్రభుత్వం ఏర్పాటు కాగానే దానిని ఏర్పాటు చేసి తీరుతామన్నారు. నియోజక వర్గంలో తాగునీరు, సాగుతారు, కరంటు, రహదారులను నిర్మించా మన్నారు. ముఖ్యమంత్రి ఆశీస్సులతో వనపర్తి నియోజక వర్గాన్ని రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలబెడతాన న్నారు. షటిల్ క్రీడాకారులతో కలిసి కాసేపు మంత్రి నిరంజన్ రెడ్డి షటిల్ ఆడారు. అనంతరం జిల్లా కేంద్రం లోని 27వ వార్డులో వార్డు కౌన్సిలర్ లక్ష్మీ దేవమ్మ, స్థానిక నాయకులతో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్ర మంలో నియోజకవర్గ ఎన్నికల ప్రతినిధి వంగూర్ ప్రమోద్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, జిల్లా అధికార



ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షుడు మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్, రీజనల్ అథారిటీ సభ్యులు ఆవుల రమేష్, మీడియా సెల్ కన్వీనర్లు నందిమల్ల శ్యామ్, నందిమల్ల అశోక్, మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు నరసిం హ, సింగిల్ విండో వైస్ చైర్మన్ పోతులపల్లి రాజు, కౌన్సిల ర్లు కంచె రవి, పాకనాటి కృష్ణయ్య, జంపన్నా, పుట్టపాకుల మహేష్, నాగన్న యాదవ్, భాష్య నాయక్, నాయకులు మురళి సాగర్, రవి, బీరయ్య, ఇమ్రాన్, నందిమల్ల సుభా ష్, శివ సంతోష్ కుమార్, ముని కుమార్, సతీష్ పాల్గొన్నారు.

ప్రతిపక్షాలకు మన సత్తా చూపిద్దాం

• బీఆర్ఎస్ కల్వకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్



వెల్దండ : ప్రతిపక్షాలకు మన సత్తా చూపించాలని బీఆర్ఎస్ కల్వకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చౌదర్ పల్లి సమీపంలోని ప్రైవేట్ గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన మండలం ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రతిపక్ష నాయ కుల నోరల్లకు తాళం వేసేలా కార్యకర్తలు ఓటర్లను ఆలోచింప జేసి బీఆర్ఎస్‌కి ఓట్లు వేసే విధంగా మలుచుకోవాలని సూచించారు. ప్రతి కార్యకర్త నేనే కేసీఆర్ అనుకొని బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. అలాగే ఈనెల 5న ఆమనగలు పట్టణంలో జరిగే కేటీఆర్ బహిరంగ సభను విజయవంతం చేసే దిశగా ప్రతి కార్యకర్త తన వంతుగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసి విజితా రెడ్డి, మండల నాయకులు జైపాల్ నాయక్, గోపాల్ నాయక్, మాజీ ఎంపీపీ పుట్టారామిరెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, సర్పంచులు వెంకటేశ్వర్‌రావు,దార్ల కుమార్, శ్రీను, అంజయ్య, రామస్వామి, భీమయ్య, ఎంపిటిసి గుత్తి వెంకటయ్య, బల్ లక్ష్మయ్య, రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ముమ్మర తనిఖీలు

• కోటి 91 లక్షల 78 వేల రూపాయలు సీజ్

• 277 కేసులలో 559 మంది బైండ్ ఓవర్

కందనూలు : తెలంగాణ రాష్ట్రంలో 2023 నవంబర్ 30న అసెంబ్లీ ఎన్నికల నేపత్యంలో రాష్ట్రంలో ఎలక్షన్ కోడ్ అమలులోకి ఉంది. నాగర్‌కర్నూల్ జిల్లాలో 24/7 ముమ్మర తనిఖీలు చేయడం జరుగుతుంది. జిల్లాలో ఇప్పటివరకు 257 క్యాష్ సీజ్ కేసులు చేసి రూ.1,91,78,608 క్యాష్ నీ సీజ్ చేయడం జరిగింది. మొత్తం 239 లిక్కర్ కేసులు చేసి 3413.38లీటర్స్ మద్యం సీజ్ చేయడం జరిగింది. అందులో 1066లీటర్ సార, 2347.38లీటర్ల బీర్లు, ఐఎంఎఫ్ఎల్ సీజ్ చేయడం జరిగినది. సీజ్ అయిన లిక్కర్ అమౌంట్ అందజ రూ.18,045,63. 277 బైండ్ ఓవర్ కేసులు చేసి 559మందిని బైండ్ ఓవర్ చేయడం జరిగింది. 9 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు.

కారుకు ఓటేయ్యండి.. బీఆర్ఎస్‌ను గెలిపించండి



కొల్లాపూర్ రూరల్ : నేడు కొల్లాపూర్ మండలం, బోడబండ తండా.. వడ్డె గుడిసెలు.. అంజనగిరి.. ఎర్రగట్టు బొల్లారం. సున్నపుతాండ. గ్రామాల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు గ్రామ పంచాయతీల అభివృద్ధికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కి ధన్యవాదాలు తెలియజేసి రానున్న ఎన్నికల్లో కారు గుర్తుపైన ఓటు వేసి టిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ది సంక్షేమాల ప్రభుత్వం

• ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి

నవతెలంగాణ-తెలకపల్లి

తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యం లో ప్రజలకు ఎన్నో రకాల సంక్షేమాలను అందించిందని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారం లో భాగంగా మండల పరిధిలోని కారువంగ, జమిస్తాపూర్, చిన్న ముద్దునూరు, నడిగడ్డ, గౌరారం గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభు త్వం అధికారంలోకి వచ్చాక రైతుల సంక్షేమానికి పెద్దపీట వేసిందని గ్రామాలలో మౌలిక వసతులు కల్పించి స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదింద్దన్నారు. మరింత అభివృద్ధి కోసం మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. అదేవిధంగా మండలం



లోని అన్ని గ్రామాలలో సర్పంచులు పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించి బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమాలను వివరించి మరోసారి ఎమ్మెల్యేగా మర్రి జనార్దన్ రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బైకాని శ్రీనివాస్ యాదవ్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ మాధవరం హనుమంతరావు మాజీ జెడ్పిటిసి మండల పార్టీ అధ్యక్షులు ఈదుల నరేందర్ రెడ్డి వివిధ గ్రామాల ఎంపిటిసిలు సర్పంచులు మండల నాయకులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు, జేసీబీ పట్టివేత



రేవల్లి : గోపాల్‌పేట్ మండల పరిధిలోని చెన్నూరు వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిని పోలీసులు పట్టుకున్నారు. సమాచారంతో పోలీసు సిబ్బంది చెన్నూరు వాగులోకి వెళ్లి చూడగా అక్రమంగా వాగు నుండి ఒక జేసీబీతో రెండు ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నట్లు తెలిపారు. ట్రాక్టర్లను, జేసీబీని స్టేషన్‌కు తరలించి పోలీసు సిబ్బంది ఫిర్యాదు మేరకు అక్రమ ఇసుక తరలిస్తున్న గోపాల్‌పేట్ గ్రామానికి చెందిన పుల్లయ్య యొక్క ట్రాక్టర్లను, డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

నేడు జిల్లా కార్యదర్శి వర్గం సమావేశం

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం.డి.జబ్బార్



వనపర్తి : శనివారం ఉదయం 11గంటలకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సమావేశం, ఒంటి గంటకు పార్టీ జిల్లా కమిటీ సమావేశం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఉంటా యని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం.డి.జబ్బార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశాలకు పార్టీ సభ్యులు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి వర్గం సభ్యులు జాన్ వెస్లీ హాజరవుతారని తెలిపారు. జిల్లా రాజకీయ పరిస్థితులు, పరిణామాలు మీద చర్చ జరుగుతుందని, విద్యుత్, సాగునీరు, ఉపాధి, రైతు రుణమాఫీ సమస్యలపై చర్చించి కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఎస్పీ కార్యాలయాన్ని సందర్శించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు



వనపర్తి : వనపర్తి జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులుగా రాజేంద్రసింగ్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ రక్షిత కె మూర్తి పుష్ప గుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం వనపర్తి నియోజకవర్గం ఎన్నికలకు సంబంధించిన ప్రణాళిక, ప్రొఫైల్‌ను రాజేంద్ర సింగ్ పరిశీలించారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు వనపర్తి నియోజకవర్గానికి ఏర్పాటు చేసిన వ్యయ కమిటీను పరిశీలించి ఇప్పటి వరకు సీజ్ చేసిన వివరాలు, ప్రకటనలకు సంబంధించిన అంశాలు పరిశీలించారు. ఎస్పి ఇతర పోలీస్ అధికారులు వ్యయ పరిశీలకుల వెంట ఉన్నారు.

అభివృద్ధి పేరిట అంతా దోపిడీ

• కాంగ్రెస్ నాయకులు తూడిమేగారెడ్డి

• కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం



వనపర్తి : జిల్లాలో అభివృద్ధి పేరుతో అంతా దోపిడీ జరుగుతోందని కాంగ్రెస్ నాయకులు తూడి మేఘారెడ్డి విమర్శించారు. వనపర్తి పట్టణంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన వనపర్తి మండల కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనానికి మేఘారెడ్డి అభిమానులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చారు. ఈ సందర్భంగా మేఘారెడ్డి మాట్లాడుతూ 2009వ సంవత్సరంలో కొల్లాపూర్ నియోజకవర్గంలో డిపాజిట్ కోల్పోయిన ప్రస్తుత ఎమ్మెల్యే 2014 ఎన్నికల్లోను ఓటమిపాలయ్యాడని తన రక్తం ధార పోసి కాలువలు నిర్మాణం చేపడితే 2018 ఎన్నికల్లో ప్రజలు ఆయనకు ఎమ్మెల్యేగా పట్టం కట్టారని ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలో నియోజకవర్గ అభివృద్ధికి పాల్పడాల్సిన మంత్రి భూకబ్జాలకు పాల్పడ్డారని అల్లంపూర్, పెబ్బేరు సంత వనపర్తి రాజా గారి దేవాదాయ భూములు పెద్దమందడి, మోజర్ల, పానగల్ మండలంలో తన ఫామ్ హౌస్‌లు ఏర్పాటు చేసుకొని ప్రజాధనాన్ని నిలువునా దోచుకుంటున్నాడన్నారు. 2018 ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గంలో రావుల చంద్రశేఖర్ రెడ్డి, చిన్నారెడ్డి రెండు ముసలేద్దుల్లా ఉన్నారని వారిని ఓడిస్తే తప్ప వనపర్తి నియోజకవర్గం అభివృద్ధి చెందదని చెప్పిన నిరంజన్‌రెడ్డి నేడు అభివృద్ధి పథం పేరుతో అంతా అవినీతి పాలన కొనసాగిస్తున్నాడని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల నుంచి వివిధ పార్టీలకు చెందిన 225మంది కాంగ్రెస్‌లో చేరారు. వీరికి మేఘారెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ కిచ్చారెడ్డి, వనపర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు రవికిరణ్, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్, వడ్డెర సంఘం రాష్ట్ర నాయకులు రమేష్, గణపురం మాజీ ఎంపీపీ క్యామ వెంకటయ్య, ఖిల్లా గణపురం మండల రైతుబంధు సమితి అధ్యక్షులు వెంకట్రావు, ఖిల్లా గణపురం మండలం సింగిల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, ఎంపీటీసీ నాగరాజు, మానాజిపేట్ మాజీ సర్పంచ్ సతీష్, శ్యాంసుందర్ రెడ్డి, మాజీ సర్పంచులు సత్య శీలా రెడ్డి, పాపిరెడ్డి నాయకులు పాల్గొన్నారు.